# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

గురువారం హైదరాబాద్ 12.12.2024 | 24 క్యారెట్లు 80,215.00 | కిలో వెండి 1,07,000.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:49

www.vishalabharati.com


# త్వరలో కేబినెట్ విస్తరణ..!

- వారం రోజుల్లో కొత్త మంత్రులు
- నేడు అధిష్టానం పెద్దలతో సీఎం భేటీ
- ఢిల్లీకి ఆశావహులు.. ముమ్మరంగా ప్రయత్నాలు
- రాహుల్‌తో భట్టి విక్రమార్క భేటీ
- నలుగురికి పదవులు దక్కే అవకాశం



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఎమ్మెల్యేలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. మూడు రోజుల ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బుధవారం జైపూర్‌లోని బంధువుల వివాహానికి హాజరయ్యారు. నేడు ఢి ల్లీకి చేరుకుని అధిష్టానం పెద్దలతో భేటీ కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీకి చేరుకుని రాహుల్ గాంధీతో భేటీ అయినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కొత్త మంత్రులపై వారు అధిష్టానం పెద్దలతో మాట్లాడి డిసైడ్ చేయనున్నారు. చర్చలు ఫలప్రదమైతే వారం పది రోజుల్లో మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశాలున్నాయి. కాగా, గత కొంత కాలంగా మంత్రివర్గ విస్తరణ పెండింగ్‌లో ఉందని, ఈ విషయంలో నిర్ణయం తీసుకోకపోతే తప్పుడు సంకేతాలు వెళ్తాయని రాహుల్‌కు భట్టి చెప్పినట్టు సమాచారం. రాష్ట్రంలో కులగణన సర్వే బాగా జరిగిందని, దీనివల్ల బీసీలు పార్టీకి సానుకూలంగా మారుతున్నారని, కులగణన వివరాల ఆధారంగా సంక్షేమ

..మిగతా 2 లో

# అధికారమిస్తే అస్థిత్వాన్ని దెబ్బతీస్తారా?

- తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్ర వహిస్తారా?
- కాంగ్రెస్ పాలనలో అందరూ బాధితులే అయ్యారని విమర్శ
- బీఆర్ఎస్ తలుచుకుంటే రాజీవ్, ఇందిరా గాంధీ విగ్రహాలు ఉండేవా?
- రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేస్తూ లోక్ సభ ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేఖ రాశారు. నమ్మి అధికారమిస్తే తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీస్తున్నారని ఆ లేఖలో మండిపడ్డారు. తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్ర వహిస్తారా? అని రాహుల్ గాంధీని నిలదీశారు.ఆరు గ్యారెంటీలు సహా ఇచ్చిన హామీలు పత్తా లేకుండా పోయాయన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతుల నుంచి ఆడబిడ్డల వరకు... వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక వర్గం వరకు అందరూ బాధితులే అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధమేనని... అన్ని రంగాల్లో సంక్షోభం నెలకొందన్నారు.బీఆర్ఎస్ పదేళ్లలో పేదల బతుకులు మార్చడమే కానీ పేర్లు మార్చలేదన్నారు. కానీ కాంగ్రెస్ అన్నింటినీ మారుస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ తలుచుకుంటే రాజీవ్, ఇందిరా గాంధీ విగ్రహాలు ఉండేవా? అని ప్రశ్నించారు. ఇలాంటి సంస్కృతికి సీఎం ఫుల్ స్టాప్ పెట్టకుంటే జరగబోయేది అదేనని హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇళ్లకు 80 లక్షల దరఖాస్తులు

- నెలాఖరులోగా పరిశీలన పూర్తిచేయాలి
- వరంగల్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలి
- కలెక్టర్లతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలనను ఈ నెల 31వ తేదీ లోపు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. బుధవారం సచివాలయంలో సీఎం సలహాదారు వేం

..మిగతా 2 లో

# కుంట్లూరు పెద్ద చెరువు కబ్జా ఉత్తదే..

- మొన్నటి నుంచి అధికారుల సర్వే
- నిన్న చెరువును పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్
- చెరువు కబ్జా జరగలేదని నిర్ధారణ
- అబద్ధపు ఫిర్యాదులు ఇవ్వొద్దని హెచ్చరిక
- కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- ఒక్క గజం కూడా చెరువు కబ్జా జరగలేదు
- రోడ్డు కోసం మున్సిపాలిటీ నిధులు వాడామన్నది అబద్ధం
- సొంత నిధులతోనే రోడ్డును వేసుకుంటున్నాం
- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చామ విజయశేఖర్ రెడ్డి





విశాలభారతి, పెద్ద అంబర్‌పేట్:

రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్‌పేట్‌లోని కుంట్లూరు పెద్ద చెరువు కబ్జా జరుగుతుందన్న ఆరోపణలపై స్పందించిన హైడ్రా అధికారులు నిన్నటి నుంచి సర్వే ప్రారంభించారు. హైడ్రా అధికారులు సర్వే చేస్తున్న కుంట్లూరు పెద్ద చెరువు స్థలాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈ రోజు పరిశీలించారు. చెరువులో ఎలాంటి కబ్జా జరగలేదని రంగనాథ్ నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది. దీనిపై మున్సిపల్ కమిషనర్‌సింగిరెడ్డి రవీందర్ రెడ్డితో రంగనాథ్ చర్చించారు. ఎలాంటి

..మిగతా 2 లో



# ఉత్తమ లెజిస్లేటర్ పురస్కారం..

- ఉత్తమ పార్లమెంటేరియన్ మాదిరి ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నాం
- స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పునశ్చరణ తరగతులు
- మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఉత్తమ పార్లమెంటేరియన్ మాదిరే తెలంగాణ శాసనసభ, మండలిలో ఉత్తమ లెజిస్లేటర్ పురస్కారాన్ని ఇచ్చే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజలతో మమేకమై వారి మనసులను గెలిస్తేనే నిజమైన ప్రజాప్రతినిధులు అవుతారని మండలిఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు.

..మిగతా 2 లో



# నాపై కేసులు కొట్టేయండి

- హైకోర్టును ఆశ్రయించిన అల్లు అర్జున్

..మిగతా 7 లో

# మోహన్ బాబుకు ఊరట

- విచారణకు రావాలని పోలీసుల నోటీసులు
- స్టే ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించిన మోహన్ బాబు
- 24వ తేదీ వరకు మినహాయింపు ఇచ్చిన హైకోర్టు
- 2 గంటలకోసారి మోహన్ బాబు ఇంటి వద్ద చూసి రావాలని పోలీసులకు ఆదేశం



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

సినీ నటుడు మోహన్ బాబుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. మోహన్ బాబుకు పోలీసులు జారీ చేసిన నోటీసులపై హైకోర్టు స్టే ఇచ్చింది. మోహన్ బాబు, మంచు మనోజ్ పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. ఈ క్రమంలో ఇరువురికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. రాచకొండ పోలీసులు

..మిగతా 2 లో



# రాజ్యసభలో ప్రతిష్టంభన

- దన్‌ఖడ్‌పై అవిశ్వాస తీర్మానం
- బీజేపీ సభ్యులకు త్రివర్ణ పతాకాలు, గులాబీలు

..మిగతా 2 లో

# ఇంకెన్నాళ్ళు అగ్రకులాల పాలన

- 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా రెడ్లు
- ఈసారైనా బీసీ నేతలకు ఇవ్వాలని డిమాండ్
- బీసీలకు పదవులిచ్చి గౌరవించాలి



విశాలభారతి, నూతనకల్:

దేశ వ్యాప్తంగా బీసీ ఎజెండా విస్తృతంగా చర్చ జరుగుతుంది. 2024 రాష్ట శాసనసభ ఎన్నికల్లోనూ బీసీ రాజకీయ ప్రాధాన్యతపై అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎజెండా చేర్చారు. కాంగ్రెస్ పార్టీ ఒక అడుగు ముందుకు వేసి కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించింది. కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కులగణన ద్వారా దేశంలో ఏ వర్గం ప్రజలు ఎంతమంది ఉన్నారో తెలుస్తుంది. తద్వారా రిజర్వేషన్లు ఫలాలు అందరికీ సమానంగా అందుతాయని అన్నారు. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో కులగణన తెర మీదకు వచ్చింది. ఫలితంగా రాష్టంలో, ఓబీసీలు, మహిళల సంఖ్యపై స్పష్టత రానున్నది. దీని ద్వారా దేశ అభివృద్ధి, రాజకీయ స్థితిగతులు మారతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన చరిత్రలో నిలిచిపోనుందని కాంగ్రెస్ పార్టీ నేతలు అంటున్నారు. ఆ కాంగ్రెస్ పార్టీలోనే బీసీలకు అన్యాయం జరుగుతుందనీ నూతనకల్ మండల

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
12.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
2
vishalabharathi Telugu Daily
GENERAL NEWS

## తెలంగాణలో 10 వేల డ్రైవింగ్ లైసెన్సులు రద్దు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమిస్తున్న వారిపై ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 10 వేల 113 మంది డ్రైవింగ్ లైసెన్స్‌లను 6 నెలల పాటు రద్దు చేసినట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. రద్దు చేసిన లైసెన్స్ లలో 7దాదాపు 70 శాతం డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన మందుబాబులదే అని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపడం చట్ట విరుద్ధం. మొదటి దొరికితే ఫైన్ వేసి కోర్టు ముందు హాజరుపర్చుతారు పోలీసులు. అయితే మూడోసారి కూడా మద్యం సేవించి పోలీసులకు చిక్కితే కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు వారి లైసెన్స్ లను రద్దు చేస్తున్నారు అధికారులు.రద్దైన లైసెన్స్ లలో...70 శాతం మందు బాబులవి,


కుంట్లూర్ పెద్ద చెరువును సర్వే చేస్తున్న హైడ్రా అధికారులు

# కుంట్లూరు పెద్ద చెరువు కబ్జా ఉత్తదే..

మొదటి పేజీ తరువాయి

కబ్జా జరగలేదని అధికారులు వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కమిషనర్ రంగనాథ్ ఫిర్యాదు చేసిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. తప్పుడు ఫిర్యాదులు ఇచ్చి తమ విలువైన సమయాన్ని వృథా చేయొద్దని సూచించినట్లు తెలుస్తోంది. రాజకీయ కక్షలుంటే రాజకీయంగా చూసుకోవాలే తప్ప అధికారులకు తప్పుడు సమాచారం ఇవ్వడం సరికాదని ఫిర్యాదు దారులపై మండిపడ్డట్లు తెలుస్తోంది.

**అసలేం జరిగిందంటే..**

పెద్దఅంబర్‌పేట పురపాలక సంఘం పరిధిలోని కుంట్లూరు పెద్ద చెరువు సర్వేనంబర్ 185లో సుమారు 96 ఎకరాల్లో విస్తరించి ఉంది. అయితే చెరువు భూమిలో మున్సిపాలిటీ నుంచి రూ.20 లక్షలు కేటాయించి స్థానిక ప్రజాప్రతినిధి చామ విజయశేఖర్ రెడ్డి తన వ్యవసాయ క్షేత్రానికి రోడ్డు వేస్తున్నాడని మాజీ సర్పంచ్ కళ్లెం ప్రభాకర్ రెడ్డి, కళ్లెం వెంకటరెడ్డి తదితరులు ఇటీవల హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, కేవలం వ్యవసాయ భూమి వద్దకే రోడ్డు వేసేందుకు చెరువు స్థలాన్ని కబ్జా చేస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు మంగళవారం తమ సిబ్బందితో చెరువును సర్వే చేయించారు. కాగా బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెరువును పరిశీలించారు. ఈ నేపథ్యంలో అక్కడ ఎలాంటి కబ్జాలు జరగలేదని నిర్ధారించుకున్న తర్వాత రంగనాథ్ అక్కడి నుంచి వెళ్లిపోయారు.

**తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చామ విజయశేఖర్ రెడ్డి**

రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరు పెద్ద చెరువుకు అనుకొని ఉన్నటువంటి తమ వ్యవసాయ భూమి వద్ద వేసుకున్న రోడ్డుపై తమకు గిట్టనటువంటి వారు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని చామ విజయశేఖర్ రెడ్డి తెలిపారు. కంప్లైంట్ ఇచ్చిన వ్యక్తులే పెద్ద ఎత్తున భూ కబ్జాలకు పాల్పడ్డారని.. దానిని కప్పిపుచ్చుకునేందుకు తమపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తాము ఎక్కడా గజం భూమిని కూడా ఆక్రమించలేదని.. ఒక్క గజం ఆక్రమించినట్లు తేలినా రెండు గజాలు ఇచ్చేందుకు సిద్ధమని తెలిపారు. మాకు ప్రభుత్వ భూములు కబ్జా చేయాల్సిన అవసరం లేదని.. మేము పది మందికి న్యాయం చేసే వాళ్లమే తప్ప ఒక్కరికి అన్యాయం చేసే రకం కాదని తెలిపారు. ఇక్కడ గతంలోనే రోడ్డు ఉందని.. దానిని పెంచేందుకు మున్సిపాలిటీ తీర్మానించిందని తెలిపారు. రోడ్డు కోసం తాము మున్సిపాలిటీ నిధులు వెచ్చించామన్నది పచ్చి అబద్ధమని.. సొంత నిధులతోనే రోడ్డు వేశామని తెలిపారు. తామంటే గిట్టని వారు.. రాజకీయ దురుద్దేశంతో తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

# త్వరలో కేబినెట్ విస్తరణ..!

మొదటి పేజీ తరువాయి

పథకాలు రూపొందించాల్సిన అవసరం ఉందని కూడా భట్టి తెలిపినట్టు సమాచారం. కులగణనను రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసినందుకు భట్టిని రాహుల్ అభినందించినట్టు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. సీఎం రేవంత్ రెడ్డి కూడా ఈసారి ఢిల్లీ పర్యటనలో పూర్తిగా మంత్రివర్గ విస్తరణపైనే అధిష్ఠానంతో చర్చించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణ చేపట్టడంతో పాటు, పదవులు రానందుకు అసంతృప్తిగా ఉన్న వివిధ నేతలను కూడా బుజ్జగించాల్సిన అవసరం ఉందని, విస్తరణ తాలూకు పర్యవసానాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలని రేవంత్ వర్గీయులు భావిస్తున్నారు.

**ఆశావహుల లాబీయింగ్..**

రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కోసం ఆశావహులు ఢిల్లీకి రావడం మళ్లీ ప్రారంభమైంది. మల్‌రెడ్డి రంగారెడ్డి ఇప్పటికే రాగా, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురువారం రానున్నట్లు తెలిసింది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షి ఇప్పటికే ఢిల్లీలో ఉన్నారు. మంత్రివర్గ విస్తరణలో అవకాశం లభించే వారికి సంబంధించి.. సుదర్శన్‌రెడ్డి, శ్రీహరి ముదిరాజ్, ఆది శ్రీనివాస్, మల్‌రెడ్డి రంగారెడ్డి, వివేక్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వచ్చే నెల మరో ఏడెనిమిది ఎమ్మెల్సీ స్థానాలు కాంగ్రెస్‌కు లభించే అవకాశం ఉన్నందువల్ల.. ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యే ఒకరిద్దరు నేతలకు కూడా మంత్రివర్గంలో చోటు లభించవచ్చని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ జాబితాలో షబ్బీర్ అలీ, పహీం ఖురేషీ పేర్లు వినిపిస్తున్నాయి. ప్రేమ్‌సాగర్ రావు పేరును కూడా భట్టి విక్రమార్క ఢిల్లీ నేతల వద్ద ప్రస్తావిస్తున్నట్టు సమాచారం. ఇక.. తనను మంత్రివర్గంలో తీసుకుంటానని హామీ ఇచ్చి కాంగ్రెస్‌లో చేర్చుకున్నారని, తాను భువనగిరి అభ్యర్థిని కూడా గెలిపించుకున్నానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీ నేతలకు చెబుతున్నట్టు తెలిసింది. మొత్తమ్మీద, మరోసారి మంత్రివర్గ విస్తరణ అంశం ముందుకొచ్చింది.



# రాజ్యసభలో ప్రతిష్టంభన

- దన్‌ఖడ్‌పై అవిశ్వాస తీర్మానం
- బీజేపీ సభ్యులకు త్రివర్ణ పతాకాలు, గులాబీలు
- రాహుల్ గాంధీ వినూత్న నిరసన
- ఆందోళనల మధ్య గురువారానికి సభ వాయిదా

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

రెండు వేర్వేరు అంశాలపై పార్లమెంటు ఉభయసభలకు బుధవారం అంతరాయం తప్పలేదు. ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌పై అవిశ్వాసాన్ని ప్రతిపాదిస్తూ విపక్షాలిచ్చిన నోటీసుల మీద రాజ్యసభలో అధికార పక్షం భగ్గుమంది. పక్షపాత ధోరణితో ధన్‌ఖడ్ వ్యవహరిస్తుండటం వల్ల మరో మార్గం లేక ఇలా చేయాల్సి వచ్చిందని విపక్షం తిప్పికొట్టింది. రాజ్యసభ ఒకసారి వాయిదాపడి తిరిగి సమావేశమయ్యాక రాజ్యసభాపక్ష నేత జె.పి.నడ్డా మాట్లాడుతూ దేశాన్ని అస్థిరపరచడానికి బిలియనీర్ జార్జి సోరోస్‌తో కుమ్మక్కై కాంగ్రెస్ పనిచేస్తోందని ఆరోపించారు. దానిపై చర్చ జరగాలన్నారు. కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీకి సోరోస్‌తో ఉన్న ఆర్థిక లావాదేవీల నుంచి దృష్టి మళ్లించడానికే అవిశ్వాస నోటీసులు ఇచ్చారని ఆరోపించారు. సభలోపల, బయట కూడా ఛైర్మన్‌ను కాంగ్రెస్ గౌరవించట్లేదని, సభాపతి నిర్ణయాలను విమర్శిస్తోందని విరుచుకుపడ్డారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాలు, శూన్య గంట కొనసాగినా ఆ తర్వాత కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను ఉద్దేశించి తృణమూల్ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ చేసిన వ్యక్తిగత వ్యాఖ్య వివాదానికి దారితీసింది. ఆ వ్యాఖ్యను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. బెనర్జీ రెండుసార్లు క్షమాపణలు చెప్పినా వివాదం సద్దుమణగలేదు. వాగ్వాదాల నడుమ సభ పలు విరామాలు తీసుకుని చివరకు గురువారానికి వాయిదాపడింది

# మోహన్ బాబుకు ఊరట

మొదటి పేజీ తరువాయి



తనకు ఇచ్చిన నోటీసులపై స్టే ఇవ్వాలని కోరుతూ మోహన్ బాబు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం రాచకొండ పోలీసులు జారీ చేసిన నోటీసులపై స్టే ఇచ్చింది. అలాగే, పోలీసుల ముందు విచారణకు హాజరయ్యేందుకు ఈ నెల 24వ తేదీ వరకు మినహాయింపు ఇచ్చింది. జస్టిస్ బి. విజయసేన్ రెడ్డి ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. తదుపరి విచారణను ఈ నెల 24కు వాయిదా వేసింది.

ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా... మోహన్ బాబుపై నమోదైన కేసులను ప్రభుత్వ న్యాయవాది హైకోర్టుకు వివరించారు. పరస్పర ఫిర్యాదులతో కేసులు నమోదైనట్లు తెలిపారు. నిన్న సాయంత్రం జర్నలిస్ట్‌పై దాడి కేసులో మోహన్ బాబుపై మరో క్రిమినల్ కేసు నమోదైందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ వ్యవహారంలో పోలీసుల నోటీసులు అందుకున్న మంచు మనోజ్ ఈ రోజు విచారణకు హాజరయ్యారని కోర్టుకు తెలిపారు. మోహన్ బాబు ఇంటి వద్ద గస్తీ ఏర్పాటు చేయాలని ఆయన తరఫు న్యాయవాది కోర్టును కోరారు. అయితే నిత్యం గస్తీ ఏర్పాటు చేయడం కుదరదని ప్రభుత్వం తరఫు న్యాయవాది తెలిపారు. అయితే రెండు గంటలకు ఓసారి పోలీసులు అక్కడి పరిస్థితులను గమనించి వస్తారన్నారు. దీంతో, రెండు గంటలకోసారి పోలీసులు మోహన్ బాబు ఇంటి వద్దకు వెళ్లాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ వరకు పరిస్థితిని పర్యవేక్షించాలని హైకోర్టు పోలీసులను ఆదేశించింది.



# ఇంకెన్నాళ్ళు అగ్రకులాల పాలన

మొదటి పేజీ తరువాయి

ప్రజల అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నూతనకల్ మండల అధ్యక్ష బాధ్యతల్లో గత 30 ఏళ్లుగా రెడ్డి నేతలే ఉంటున్నారు. నూకల జగన్ రెడ్డి 15 సం"రాలు.నాగం సుధాకర్ రెడ్డి 15 సం"రాలు ఉన్నారు.

**అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాల్సిందే..**

ఈసారైనా బీసీ కులాలకు చెందిన వారికి మండల అధ్యక్ష పదవి ఇవ్వాలని మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, బీసీ నేతలు గొంతెత్తుతున్నారు. కాంగ్రెస్ అధిష్టానం కూడా అదే కోరుకుంటుందని అందులో భాగంగానే పీసీసీ బాధ్యతలు మహేష్ కుమార్ గౌడ్ కి ఇచ్చారని తెలిపారు. జనాభాలో తామెంతో ఉన్నా కానీ తమ కంటే తక్కువ శాతం ఉన్న రెడ్డి కులానికి చెందిన వారికి ఇవ్వడం సరైన నిర్ణయం కాదని ఆ పార్టీ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 40 సంవత్సరాలుగా రెడ్డి వర్గానికి కేటాయించడం పై బీసీ నేతలు అలక చెందినట్లున్నారు. ఏది ఏమైనా త్వరలో జరగబోయే మండల పార్టీ కమిటీలో బీసీ కులానికి చెందిన వ్యక్తికి పార్టీ అధ్యక్ష బాధ్యతలు కేటాయించాలని బీసీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. బీసీలకు నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ బీసీ లకు కేటాయించి న్యాయం చేస్తారని బీసీలు ఆశిస్తున్నారు. త్వరలో జరగబోయే కమిటీలో మళ్ళీ పాత పద్ధతి అనుసరించి పార్టీ మండల అధ్యక్ష పదవి బాధ్యతలు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి ఇస్తారా ? లేక బీసీలకు పెద్ద పీట వేస్తారా అనేది వేచి చూడాలి.




# బిగ్ 'సి' లో వినూత్న ఆఫర్లు

- 22వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేకతలు

**హైదరాబాద్ - విశాల భారతి :**

దక్షిణ భారతదేశంలోనే నెంబర్ వన్ మొబైల్ రిటైల్ విక్రయ సంస్థ బిగ్ 'సి'.. తన 22వ వార్షికోత్సవం సందర్భంగా వినూత్న ఆఫర్లను ప్రకటించింది. సంస్థ ఫౌండర్, సీఎండి ఎం. బాలు చౌదరి ఈ ఆఫర్ల వివరాలను వెల్లడిరచారు. తమ బిగ్ 'సి' ప్రారంభించి.. 22 వసంతాలు పూర్తయ్యాయని, ఆరంభించిన అనతి కాలంలోనే బిగ్ 'సి'.. మొబైల్ ఫోన్లకు సంబంధించిన ప్రతి రంగంలోనూ నెంబర్ వన్ స్థానానికి ఎదిగిందని ఆయన తెలిపారు. ప్రతి పండుగను, ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించడం తమ బిగ్ సి ఆనవాయితీ అని, అదేవిధంగా ఈ 22వ వార్షికోత్సవం సందర్భంగా కూడా వినూత్న ఆఫర్లను ప్రకటిస్తున్నామని ఆయన తెలిపారు. స్మార్ట్ ఫోన్ కొనుగోలు పై రూ.5,999 విలువగల స్మార్ట్ వాచ్ లేదా రూ. 1,799 విలువ గల ఇయర్ బర్డ్స్‌ను కేవలం రూ. 22కే అందిస్తామని ఆయన తెలిపారు. ఇంతేకాక 10% వరకు తక్షణ క్యాష్ బ్యాక్, మొబైల్ కొనుగోలు కొరకు జీరో డౌన్ పేమెంట్, నో కాస్ట్ ఈఎంఐ ఆఫర్లను కూడా అందిస్తున్నామని ఆయన వివరించారు. ఇవి మాత్రమే కాక ప్రతి మొబైల్ కొనుగోలు పై ఒక ఖచ్చితమైన బహుమతిని కూడా అందిస్తామని, కింద పేర్కొన్న ఆఫర్లు కూడా వర్తింపజేస్తామని ఆయన తెలిపారు.

6 వివో, ఒప్పో, ఎంఐ, రియల్ మీ, వన్ ప్లస్ మొబైల్స్ కొనుగోలుపై 10% వరకు తక్షణ క్యాష్ బ్యాక్. సామ్ సంగ్ మొబైల్స్ కొనుగోలుపై రూ. 20వేల వరకు తక్షణ క్యాష్ బ్యాక్. 6 ఐఫోన్ మొబైల్స్ కొనుగోలుపై రూ. 7వేల వరకు తక్షణ డిస్కౌంట్. బ్రాండెడ్ అక్సెసరీస్ పై 51% వరకు డిస్కౌంట్. 6 ఎ.టి.యం కార్డుపై ఎలాంటి వడ్డీ మరియు డౌన్ పేమెంట్ లేకుండానే మొబైల్, స్మార్ట్ టీవీ, ల్యాప్టాప్, ఎయిర్ కండీషనర్ లు కొనుగోలు చేసే ఆకర్షణీయమైన సదుపాయాన్ని కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. బిగ్ 'సి' అంటే మొబైల్... మొబైల్ అంటే బిగ్ 'సి' అని చెప్పుకునే రీతిలో తమ బిగ్ 'సి' అభివృద్ధి చెందిందని, మొబైల్ ఫోన్లకు సంబంధించిన ప్రతి రంగంలోనూ బిగ్ 'సి' నెంబర్ వన్‌గా కొనసాగుతోందని ఆయన అన్నారు. తమ ప్రణాళిక, శ్రమ ఉన్నత వ్యాపార విలువలకు.. ప్రజానీకం ఆదరాభిమానాలు తోడవడంతోనే... తమకు ఈ అత్యున్నత స్థాయి, స్థానం లభించాయని ఆయన పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలలోని ప్రజానీకమంతా బిగ్ సి అందిస్తున్న ఈ అమిత ఆకర్షణీయమైన ఆఫర్లను వినియోగించుకొని, అత్యుత్తమ మొబైల్స్‌ను సొంతం చేసు కోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

# ఉత్తమ లెజిస్లేటర్ పురస్కారం..

మొదటి పేజీ తరువాయి

రెండ్రోజుల పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నిర్వహించే పునశ్చరణ తరగతులు బుధవారం ఇక్కడ మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ లో ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో స్పీకర్, మండలి ఛైర్మన్ ప్రసంగించారు. మండలి ఛైర్మన్ గుత్తా మాట్లాడుతూ, "ప్రజా ప్రతినిధి పదవి మహోన్నతమైనది. గాలివాటం రాజకీయాలు మొదలయ్యాక ఒకసారి గెలిచాక మళ్లీ గెలవడం కష్టంగా ఉంది. మొదటిసారి ఎన్నికై మళ్లీ గెలిచే వారు 25 శాతమే. ఇప్పుడున్న 119 మంది ఎమ్మెల్యేల్లో 57 మంది నూతనంగా ఎన్నికయ్యారు. గెలవగానే పక్కన వచ్చి చేరే వాళ్లతో జాగ్రత్తగా ఉండాలి. ఎమ్మెల్యేలు ప్రజలకు దూరం అవడానికి, ఎన్నికల్లో ఓడిపోవడానికి ప్రధాన కారణం పీఏలు, పీఆర్‌వోలే. ప్రజల నుంచి ఫోన్లు వస్తే వారు ఎత్తి కసురుకుంటున్నారు. వారితో జాగ్రత్తగా ఉండాలి. వచ్చే ఫోన్లను ప్రజాప్రతినిధులే ఎత్తి మాట్లాడాలి" అని సూచించారు. సభాపతి ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ.."శాసనసభ్యులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. అసెంబ్లీ జరుగుతున్నప్పుడు రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా గమనిస్తుంటారు, చర్చించుకుంటారు. ప్రత్యక్ష ప్రసారం వల్ల సభ్యులు ఏం మాట్లాడుతున్నారో ప్రజలకు తెలిసిపోతుంది. గతంలో శాసనసభ సమావేశాల సమయంలో సినిమాల విడుదలను వాయిదా వేసేవారు. రోశయ్య, బోడేపూడి వెంకటేశ్వరరావు, ఓంకార్, వైఎస్ రాజశేఖరరెడ్డి, నర్రా రాఘవరెడ్డి వంటి సీనియర్ సభ్యులు గొప్ప వక్తలు. వారు సభలో మాట్లాడుతూ కొత్త సభ్యులకు స్ఫూర్తినిచ్చే వారు. సభలో మాట్లాడడానికి సమాచారం, వాగ్ధాటితో పాటు సభా వ్యవహారాలు, నిబంధనలపై అవగాహన ఉండాలి. చట్టాల రూపకల్పన, వాటి అమలు, అవి ప్రజలకు ఎంతవరకు ఉపయోగపడుతున్నాయో చర్చించాలి. గతంలో మాదిరిగా మొక్కుబడిగా ఒకటి రెండు రోజులు కాకుండా ప్రభుత్వం కోరిన విధంగా ఎక్కువ రోజులు సభా సమావేశాలు నిర్వహిస్తాం" అని తెలిపారు. పునశ్చరణ తరగతులకు హాజరైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి, ఉత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటీఎం నుంచి పీఎఫ్ విత్‌డ్రా

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

కోట్లాది మంది ప్రావిడెండ్ ఫండ్ ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పీఎఫ్ ఎకౌంట్లలో జమ చేసుకున్న సొమ్మును ఏటీఎంల ద్వారా విత్ డ్రా చేసుకునే సదుపాయాన్ని కల్పించబోతుంది. వచ్చే ఏడాది నుంచి అంటే 2025 నుంచే ఈ సేవలు అందుబాటులోకి వస్తాయని కేంద్ర కార్మిక శాఖ కార్యదర్శి సుమితా డావ్రా ప్రకటించారు. దేశవ్యాప్తంగా ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్‌వో)లో ఏడు కోట్ల మంది యాక్టివ్ యూజర్లు ఉన్నారు. తమ వేతనాల నుంచి ప్రతి నెల 12 శాతాన్ని పీఎఫ్ ఖాతాలో జమ చేసుకుంటారు. ఉద్యోగం చేసే కంపెనీ కూడా అంతే మొత్తంలో ఉద్యోగి పీఎఫ్ ఎకౌంట్ లో జమ చేస్తుంది. ఇలా జమ చేసిన మొత్తాన్ని ఏదైనా అవసరాల కోసం విత్ డ్రా చేసుకోవాలంటే సవాలక్ష ప్రయత్నాలు చేయాలి. అయినా వారం, పది రోజుల వరకు ఉద్యోగి ఖాతాలో నగదు జమ కాదు

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

గురువారం,
12.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా చామ అను కిరణ్ రెడ్డి

**విశాల భారతి - పెద్ద అంబర్పేట్:**



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న చామ అను కిరణ్ రెడ్డి రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా నియమితులయ్యారు, గతంలో నియోజకవర్గ ఎలెక్టెడ్ వైస్ ప్రెసిడెంట్ గా ఉండి వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియామకమై పలు పలు విధాలుగా సేవలు అందించిన చామ కిరణ్ రెడ్డిని జిల్లా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులందరూ కలిసి కార్యదర్శిగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా చామ అను కిరణ్ రెడ్డి మాట్లాడుతూ నా సేవకు తగిన ఫలితం అందిందని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ నా బాధ్యత మరింత పెరిగిందని ముమ్మందు ఇంకా కార్యక్రమాలు ముమ్మరం చేస్తూ పార్టీ ఎదుగుదలకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు, నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని చెప్పారు.

## అభివృద్ధిలో దూసుకుపోతున్న బోడుప్పల్

**మేడిపల్లి,విశాలభారతి:**



అభివృద్ధి సంక్షేమం రెండు తమకు సమ ప్రాధాన్యతలని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. బుధవారం నాడు కార్పొరేషన్ పరిధిలోని 1 వ డివిజన్ లో రూ.135.50 లక్షలతో ,15 వ డివిజన్ లో రూ.48 లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు,కమీషనర్, తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వశక్తితో ఎదిగి ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- **రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి**
- **శ్రీ మల్లిఖార్జున వీల్స్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సత్తు వెంకట రమణ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**



యువతరం స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకొని స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నంలో శ్రీ మల్లిఖార్జున వీల్స్ సెంటర్ ను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం రూపురేఖలు ఐదేండ్లలో సమూలంగా మారిపోయాయని , ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయని అన్నారు. బిడిఎల్ , వైట్ గోల్డ్ తదితర సంస్థలు పూర్తిస్థాయిలో పనిచేసేటప్పటికీ రెండువేల కుటుంబాలు కొత్తగా వస్తాయని , వ్యాపారపరంగా అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని చెప్పారు. ఇక్కడి యువత స్వయం ఉపాధి అవకాశాల పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని , ఇబ్రహీంపట్నం బిజినెస్ సెంటర్ గా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు , కాంగ్రెస్ నాయకులు కప్పరి చందు , బర్ల జగదీష్ , మాజీ సర్పంచులు చిలుకల యాదగిరి , కొంగర బీరప్ప ,సొసైటీ వైస్ చైర్మెన్ సామ రవీందర్ రెడ్డి , ప్రొప్రైటర్లు సిద్దాల బిట్టు , శ్రీనివాస్ , బిఆర్ఎస్ నాయకులు నిట్టు జగదీష్ , వీరయ్య , జనార్ధన్ రెడ్డి , గుజ్జ యాదగిరి , అచ్చన్న కృష్ణ , కోడూరి మహేందర్ , శేఖర్ , నర్సింహ్మా , పోలిశెట్టి శివ,గార్లపాటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ ఓలింపిక్ ఆసోసియేషన్ జాయింట్ సెక్రటరీ గా కొండ విజయ్ కుమార్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

తెలంగాణ ఓలింపిక్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా చందానగర్ కు చెందిన కొండ విజయ్ కుమార్ విజయం సాదించారు. బుధవారం యల్ బి స్టేడియంలో నిర్వహించిన ఒలింపిక్ ఆసోసియేషన్ ఏన్నికల ఫలితాల్లో మాజీ పార్లమెంట్ సభ్యుడు జితేందర్ రెడ్డి ప్యానల్ లో భాగంగా సంయుక్త కార్యదర్శిగా విజయం సాదించిన కొండ విజయ్ ను పలువురు అసోసియేషన్ సభ్యులతో పాటు పలు క్రీడ సంఘాల అద్యక్ష, ప్రధాన కార్యదర్శిలు అభినందించారు. ఏన్నికల ఫలితాల అనంతరం రిటర్నింగ్ అధికారి చేతుల మీదుగా విజయం పత్రాన్ని కొండ విజయ్ కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా కొండ విజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. వచ్చే ఓలింపిక్ క్రీడల్లో తెలంగాణ నుండి పాల్గొనే క్రీడాకారులు మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేస్తామని తెలంగాణ ఓలింపిక్ అసోయేషన్ నూతన సంయుక్త కార్యదర్శి కొండ విజయ్ కుమార్ తెలిపారు.



## మోహన్ బాబు దాడి ఘటనపై జర్నలిస్టుల నిరసన

- **జర్నలిస్టులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి**
- **ఖండించిన ఉప్పల్,మేడిపల్లి జర్నలిస్టు సంఘాలు**
- **ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద జర్నలిస్టులు నిరసన**

**మేడిపల్లి,విశాలభారతి:**

జర్నలిస్టులపై మోహన్ బాబు దాడి చేయడం హేయమైన చర్యయని జర్నలిస్టు సంఘాలు అన్నారు.టీవీ9 జర్నలిస్ట్ రంజిత్ పై మోహన్ బాబు చేసిన దాడికి నిరసనగా బుధవారం ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు...ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ
సినీ నటుడు మోహన్ బాబు ను పోలీసులు వెంటనే అరెస్ట్ చేసి జర్నలిస్టులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కుటుంబ కలహాలు మీడియా ముందుకు రాకూడదని, మీడియా ప్రతినిధులు తమ వృత్తిపరమైన విధులు తాము చేస్తున్న నేపథ్యంలో వారిపై శారీరకంగా దాడులు చేయటం ఎంతమాత్రం ఆమోద్యయోగ్యం కాదన్నారు. హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న జర్నలిస్టు రంజిత్ బహిరంగ క్షమాపణ చెప్పి వైద్య ఖర్చులు మోహన్ బాబు భరించాలన్నారు.ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేవారు ఎలాంటి వారైనా ప్రజాకోర్టులో నిలబడాల్సిందేనని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాపాడి పత్రికా స్వేచ్ఛకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నిరసనలో జర్నలిస్టులు శ్రీనివాస్(సాక్షి),చంద్రమౌళి( మన తెలంగాణ), శ్రవణ్ యాదవ్ (దిశ), మరాటి మల్లేష్( విజన్ ఆంధ్ర),స్టాలిన్( టీవీ9),నరేందర్( 10టీవీ), సతీష్(రాజ్ న్యూస్) ,నాగరాజు( ప్రైమ్9),,CVR లక్ష్మణ్ ( సీవీఆర్) , చంద్రశేఖర్(వి 5), రాజు( ఇండియా నౌ) ,నందీష్(ఉదయ అక్షరం), నారగోని ప్రవీణ్ (తెలంగాణ రియల్ లీడర్స్ అసోసియేషన్) తదితరులు పాల్గొన్నారు.

## సిల్వర్ మెడల్ సాధించిన ఎర్ర పహాడ్ అథ్లెట్ శీలం గోపి

**నూతనకల్, విశాలభారతి:**



ఒరిస్సాలో నిర్వహించిన 35వ సౌత్ జోన్ నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన శీలం గోపి అండర్ 20 బాలుర 400 మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గోపి స్నేహితులు,గ్రామస్తులు, బంధువులు, గురువులు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామంలో స్వీట్లు పంపిణీ చేసి పరుగు పందెంలో గోపి ఆట తీరును కొనియాడారు. కాగా గోపి ఆల్ ఇండియా యూనివర్సిటీ లెవెల్ లో సెలెక్ట్ అయినట్లు వారు తెలిపారు.గోపి నేషనల్ లెవెల్స్ లో, ఆల్ ఇండియా లెవెల్స్ లోనే కాకుండా ప్రపంచ స్థాయిలో కూడా గొప్ప అథ్లెటిక్ గా పేరు ప్రఖ్యాతలు గడించాలని వారు కోరారు.గోపికి చిన్నప్పటినుండి ఆటలంటే మక్కువ ఎక్కువని, ఆ మక్కువతోనే పట్టుదలతో అకుంఠిత దీక్ష చేసి క్రీడారంగంలో రాణిస్తూ నేడు అథ్లెటిక్ గా రాణిస్తున్నాడని తనతో కలిసి చదువుకున్న స్నేహితులు, క్రీడాకారులు తెలిపారు.



## పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయండి

- **జలమండలి సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్**
- **అతి త్వరలో బొల్లారం, అమీన్ పూర్, తెల్లాపూర్, బీరంగూడ పరిధిలో నూతన రిజర్వాయర్లు, ట్యాంకుల ప్రారంభం**

**పటాన్ చెరు,విశాలభారతి**

జలమండలి ఆధ్వర్యంలో ఓఆర్ఆర్ ఫేజ్ 2 పరిధిలో చేపడుతున్న రిజర్వాయర్ల పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జలమండలి అధికారులతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. మూడు మున్సిపాలిటీల పరిధిలో జలమండలి ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల ప్రగతిని ఎమ్మెల్యేకు వివరించారు. ప్రధానంగా బొల్లారం, బీరంగూడ, అమీన్ పూర్, తెల్లాపూర్ పరిధిలో రిజర్వాయర్ల నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. రాబోయే 15 రోజుల్లో పంపింగ్ పనులు సైతం పూర్తి చేసి నీటిని విడుదల చేసేందుకు ప్రణాళికల సిద్ధం చేసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మూడు మున్సిపాలిటీల పరిధిలో ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. కాలుష్య జలాలతో ఇబ్బంది పడుతున్న బొల్లారం మున్సిపల్ పరిధిలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. పైపులైన్ల లీకేజీ విషయంలో త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జలమండలి జిఎం సుబ్బారాయుడు, డీజీఎంలు చంద్రశేఖర్, శివకుమార్, ఏఈలు ప్రవీణ్, పూర్ణేశ్వరి, శ్రీనివాస్, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులపై దాడులకు పాల్పడితే సహించేది లేదు

- **మోహన్ బాబును వెంటనే అరెస్ట్ చేయాలి**
- **పటాన్ చెరు నియోజకవర్గం జర్నలిస్టులు**
- **నల్ల బ్యాడ్జీలతో నిరసన, జాతీయ రహదారిపై ధర్నా**
- **పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డికి వినతిపత్రం అందజేత**

**పటాన్ చెరు,విశాలభారతి:**

మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయడాన్ని సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గ జర్నలిస్టుల ఐక్య వేదిక తీవ్రంగా ఖండించింది. దాడిని నిరసిస్తూ బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి పటాన్ చెరు జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. మీడియాపై దాడి చేసిన మోహన్ బాబును వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు వెంటనే క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు. అనంతరం జర్నలిస్టులు ర్యాలీగా వెళ్లి పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సులేమాన్, రాఘవరెడ్డి, అశ్వక్, అబ్దుల్ బాసిత్, సుదర్శన్ రెడ్డి, కాశీపతి, శ్రీనాథ్, రామారావు, రమేష్, శ్రీనివాస్, రాజు, రాజ్ కిషోర్, బసవేశ్వర్, మజీద్, నరసింహ, రఘురామిరెడ్డి, పవన్, నారాయణ, సురేందర్, బాలు, అజయ్, సత్యం, విజయ్, వివేక్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలి

- **హోరాహోరీగా సాగుతున్న సీఎం కప్ క్రీడాపోటీలు**
- **ముఖ్యఅతిథిగా పాల్గొన్న అబ్దుల్లాపూర్ మెట్ ఎంపీడీవో శ్రీవాణి రెడ్డి , ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**



క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని అబ్దుల్లాపూర్ మెట్ ఎంపీడీవో శ్రీవాణి రెడ్డి అన్నారు. "సీఎం కప్ 2024" అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని బాటసింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పోటీలకు ఆమె ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఎంపీడీవో శ్రీవాణి మాట్లాడుతూ.. ప్రస్తుత జీవన విధానం యాంత్రికంగా మారిందన్నారు. దీంతో మానసికంగా చాలా ఒత్తిడికి గురవుతున్నారన్నారు. మానసిక ఒత్తిడిని జయించాలంటే క్రీడలు చాలా అవసరమన్నారు. సీఎం కప్ వల్ల విద్యార్థుల్లో దాగిన క్రీడ నైపుణ్యాన్ని బయటకు తీసుకొచ్చేందుకు గొప్ప కార్యక్రమం అన్నారు. క్రీడాకారులు అంతర్జాతీయంగా రాణించాలంటే గ్రామ స్థాయి నుంచే ప్రోత్సాహించాలన్నారు. ప్రతి గ్రామంలో క్రీడామైదానాలను పటిష్ట పర్చాలని కోరుకున్నారు. గ్రామీణ క్రీడాకారులను గుర్తించేందుకు ఈ సీఎం కప్ 2024 పోటీలు బాగా ఉపయోగపడుతాయన్నారు. కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో, షార్ట్ పుట్, 200 మీ. పరుగు పందెం క్రీడా పోటీలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి, ఎంఈవో జగదీష్ , ఎంపీవో మధుసూదన్ చారి , పీడీ జ్యోతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి సాయం

- **జిల్లా నాయకులు మోతిలాల్ నాయక్**
- **ప్రధాన కార్యదర్శి రామావత్ నియమా నాయక్**

**పాలకీడు, విశాలభారతి:**

మండలంలోని శూన్యంపహాడ్ గ్రామానికి చెందిన గుజ్జుల శివ ఇటీవల కాలంలో మరణించగా బుధవారం వారి పెద్దకర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాలోత్ మోతిలాల్ నాయక్ యాభై కిలోల బియ్యం ,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రమవత్ నీమా నాయక్ 8వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి శివ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అతని ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్రహం, కృష్ణ ,సుబ్బారావు, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ కబడ్డీ,ఖోఖో వాలీబాల్ క్రీడలు ప్రారంభం

**విశాలభారతి,మహేశ్వరం:**



మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మున్సిపల్ గ్రౌండ్ లో జరిగిన సీఎం కప్ కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ క్రీడా పోటీలను టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్,యువజన కాంగ్రెస్ నాయకులు జెల్లా రమేశ్ గౌడ్ ఎంఈవో కృష్ణయ్య, కమిషనర్ పి.సరస్వతి, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బొర్ర జగన్ రెడ్డి, సుభాన్ యాదవ్, గుర్రం లక్ష్మారెడ్డి, జక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, లక్కీశెట్టి మనోహర్, క్యారగారి శ్రీధర్, రమేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

గురువారం,
12.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com






## సుష్మాస్వరాజ్ లేకుంటే తెలంగాణ రాష్ట్రం రాకపోయేది

- నారపరాజు

**సికింద్రాబాద్, విశాలభారతి :**

ఆ రోజున సుష్మా స్వరాజ్ పార్లమెంట్ లో లేకుంటే తెలంగాణనే రాకపోయేదని మాజీ ఎమ్మెల్సీ బీజేపీ సీనియర్ నాయకుడు అడ్వాకేట్ మాజీ యం ఎల్ సి నారపరాజు రాంచందర్ రావు స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు 6 అబద్ధాలు, 66 మోసాలు సికింద్రాబాద్ సీతాఫల్ మండిలో బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి ఆద్వర్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని సీతాఫల్ డివిజన్ అంబేద్కర్ విగ్రహం ఎదుట జరిగిన బహిరంగ సభలో రామచంద్రారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ వాళ్లు, కేసీఆర్ తెచ్చాడని బీఆర్ఎస్ వాళ్ళు చెప్పుకుంటున్నారని తెలిపారు. కానీ పార్లమెంట్ లో బిల్లు ఆమోదం పొందడం కోసం సుష్మా స్వరాజ్ చేసిన పూర్తి మద్దతు వలననే తెలంగాణ సాకరమయ్యిందని అన్నారు. రెండు సార్లు బీఆర్ఎస్ కు, ఒక సారి కాంగ్రెస్ కు అధికారం ఇచ్చి ప్రజలు మోసపోయారని కానీ మార్పు కావాలంటే ఈ సారి ఏ ఎన్నికలు వచ్చిన బీజేపీకి అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 66 మోసాలు చేసిందని, కేవలం ఒక్క సంవత్సరంలోనే ఇంత వ్యతిరేకత ఎదుర్కొంటున్న ప్రభుత్వం ఇదని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యామ్ సుందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాని, రవి ప్రసాద్, నాగేశ్వర్ రెడ్డి, కృష్ణ మూర్తి, ప్రభు గుప్తా, హరి, రాజేశ్వర్ రావు, మేకల కీర్తి, శ్యామ్ సుందర్, రాము వర్మ, శారదా మల్లేష్, హనుమంథ్ ముదిరాజ్, భాస్కర్ గిరి, కన్నాభిరాం, ప్రకాష్ గౌడ్, అనిత పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ బదిలీలకై అందరికీ అవకాశం ఇవ్వండి

- స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరసింహారెడ్డి కి వినతి
- పిఆర్టియు వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి
- ఉపాధ్యాయ బదిలీల కోసం అందరికీ ఒక్క అవకాశం ఇవ్వాలని ఉపాధ్యాయుల వేడుకోలు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

317 జీఓ తో నష్టపోయిన ఉపాధ్యాయులు మాత్రమే స్పౌస్ , ఇంటర్ డిస్ట్రిక్ట్ బదిలీలకు కాకుండా రాష్ట్రంలోని ఉపాధ్యాయ బదిలీలకై అందరికీ ఒక్క అవకాశం ఇవ్వాలని పిఆర్టీయు వ్యవస్థాపక అధ్యక్షుడు , టిపిసిసి అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మంగళవారం తెలంగాణ పాఠశాల విద్యా సంచాలకులు ఈవీ నర్సింహారెడ్డి నీ కలిసి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ స్పౌస్ బదిలీలలో కేంద్ర ప్రభుత్వ బదిలీలు, ఇంటర్ డిస్ట్రిక్ట్ బదిలీలకు 317 కేబినెట్ సబ్ కమిటీ పోర్టల్ లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారని , కానీ ఇటీవల ప్రభుత్వము ఇచ్చిన మార్గ దర్శకాలలో కేంద్ర ప్రభుత్వ , ఇంటర్ డిస్ట్రిక్ట్ స్పౌస్ లేదన్నారు. దీని వల్ల తెలంగాణ మహిళా ఉపాధ్యాయులు కొంత మంది తీవ్ర ఆవేధనలో ఉన్నారని , వారికి కూడా అవకాశం ఇవ్వాలని కోరారు. మ్యూచువల్ ట్రాన్స్ ఫర్ కేవలం 317 జి.ఓ. వారికే కాకుండా ఉపాధ్యాయులందరికీ అవకాశం ఇవ్వాలని అన్నారు. అలా చేయడం వల్ల ఎవరికి కేడర్ నష్టం జరగదనీ , జిల్లాలలో కూడా పోస్ట్ ఖాళీ లేదన్నారు. అందరికి అవకాశం ఇవ్వడం వల్ల ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుందన్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం మ్యూచువల్ అవకాశం ఇచ్చినప్పుడు సర్వీస్ నష్టపోయిన వారికి సర్వీస్ ను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నేతలు తదితరులు ఉన్నారు.



## సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని ఇన్స్పెక్షన్ చేసిన మల్టీ జోన్ II ఐజిపి

- సరిహద్దుల వెంట అక్రమ రవాణా అరికడతాం
- సత్యనారాయణ ఐజి మల్టీజోన్-II

**కోదాడ, విశాలభారతి:**

రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం ఇన్స్పెక్షన్ కు వచ్చిన ఐజి సత్యనారాయణ జిల్లా అధనపు ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ సబ్ డివిజన్ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రజిత రెడ్డి, మునగాల, హుజూర్నగర్ సీఐలు పుష్పగుచ్చం ఇచ్చి గౌరవ వందనంతో స్వాగతం తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం పరిశీలించి కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యాలయంలో నిర్వహిస్తున్న పలు రికార్డ్స్ తనకి చేసి సలహాలు అందించారు. రికార్డ్స్ నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని ఆదేశించారు. సర్కిల్ పరిధిలో ఉన్న ఐదు పోలీస్ స్టేషన్లకు సంబంధించిన భౌగోళిక మ్యాప్స్, నేరాలకు సంబంధించి హిస్టరీ షీట్స్, నేరాల నమోదులను పరిశీలించినారు. కార్యక్రమంలో అధనపు ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ సబ్ డివిజన్ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రజిత రెడ్డి, మునగాల సీఐ రామకృష్ణా రెడ్డి, హుజూర్నగర్ సీఐ చరమంద రాజు, కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ రాము, సబ్ డివిజన్ స్టేషన్ ల ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్లో సీఎం కప్ ఆటల పోటీలు

**వాజేడు, విశాలభారతి:**

మండల కేంద్రంలో జడ్పీఎస్ఎస్ హైస్కూల్ ఆవరణలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్రావు ఆధ్వర్యంలో సీఎం కప్ ఆటల పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా క్రీడాకారులకు వాజేడు వైద్య అధికారి ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు, వైద్య అధికారి గ్యానస, హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, జెడ్ పిఎస్ స్కూల్ ఉపాధ్యాయులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# లిఫ్ట్ వర్కర్స్ తొలగింపు అన్యాయం

తెలంగాణ రాష్ట్రంలో సాగర్ ఎడమ కాలువ కింద 42 లిఫ్ట్ లు ఉండగా,35 పని చేస్తుంటే లక్ష ఎకరాలు పారుగడి అవుతుంది.పులిచింతల ప్రాజెక్ట్ కింద ,వాగుల క్రింద 17 లిఫ్ట్ లు ఈ రెండు కలపి మొత్తం 59 లిఫ్ట్ లు ఉన్నవి, వేల ఎకరాల భూమి సాగు అవుతున్నది. ఈ లిఫ్ట్ లను నిర్వహించడానికి వెయ్యి ఎకరాల సాగుకు ముగ్గురు, రెండువేల ఎకరాల సాగుకి 5 గురు, ఆరువేల ఎకరాల సాగుకు 10 మంది చొప్పున సిబ్బంది (వాచ్ మెన్, లష్కర్,పంపు అపరెటర్లు) పని చేస్తున్నారు .ఈ సాగు విస్తీర్ణం పెరగడంలో లిఫ్ట్ వర్కర్స్ శ్రమ కూడా ఉంది. దాదాపు సాగర్ ఎడమ కాలవ కింద 150 మంది పైగా గత 20 సంవత్సరాలు నుండి వర్కర్స్ పనిచేస్తున్నారు. వీరికి లిఫ్ట్ చైర్మన్ లు,రైతులు దాని మెయింటెనెన్స్ కు,లిఫ్ట్ వర్కర్ లైన వాచ్మెన్, లస్కర్, పంపు ఆపరేటర్లకు 4000 నుండి 7000 వరకు నేటి వరకు వేతనాలు చెల్లిస్తున్నారు.

నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం లిఫ్ట్ ల నిర్వహణ బాధ్యతను కోదాడ, హుజూర్ నగర్ రెండు నియోజకవర్గాలలోని లిఫ్ట్ లను పైలెట్ ప్రాజెక్టు కింద ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి నిర్ణయించింది. ప్రభుత్వం బాధ్యత తీసుకుంటే రైతులకు ఖర్చులు లేకుండా చేస్తుందని రైతాంగం, పదుల సం"రాలుగా అతి తక్కువగా జీతంతో పనిచేస్తున్నా లిఫ్ట్ కార్మికులు సంతోషించారు. కానీ ప్రభుత్వ బాధ్యత అంటే లిఫ్ట్ వర్కర్స్ గా పని చేస్తున్నా వారిని తొలగించడమని అర్థమై తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వ బాధ్యతలో కార్మికులు కూడా భాగంగా ఉండాలి. కానీ అందుకు విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది.

అనేక దఫాలుగా ఈ లిఫ్టు వర్కర్స్ శ్రమకు తగిన వేతనాలు ఇవ్వాలని, కనీస వేతనం పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని

> ప్రాజెక్టులు ,లిఫ్ట్ లను నిర్మాణం చేసినప్పుడు వాటి నిర్వహణను ప్రభుత్వమే బాధ్యతగా మెయింటెనెన్స్ చేయాల్సి ఉంటుంది. కానీ ఆ బాధ్యత నుండి ప్రభుత్వాలు విస్మరించడంతో ఆ లిఫ్టుల నిర్వహణను రైతులే స్వయంగా బాధ్యత చేపట్టి ఏకరాకు 500 చొప్పున వేసుకొని ఖర్చులు భరిస్తున్నారు. అసలే పంటకి గిట్టుబాటు ధర లేక, పెరిగిన ఎరువుల ఖర్చుల భారంతో నెట్టుకొస్తున్న రైతులు లిఫ్ట్ మెయింటెనెన్స్ ఖర్చులు భారమైనందున ఆ బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని రైతులు అనేక దఫాలుగా ఆందోళన,పోరాటాలు నిర్వహించారు.



పోరాటాలు చేసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. అయినా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. రాష్ట్రంలో మార్పు రావాలని కాంగ్రెస్ ను ఎన్నుకుంటే నేడు సాగర్ ఎడమ కాలవ కింద ఉన్న లిఫ్ట్ వర్కర్ల ఉద్యోగాలకె ఎసరు పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు ఇస్తుందేమోనని ఆశపడితే ఉన్న ఉపాధికి కొరివి పెడుతున్నారు.

సూర్యాపేట జిల్లాలో తేజ ఏజెన్సీ నెల రోజుల క్రితం రిజిస్ట్రేషన్ చేయించుకోగా , ఏజెన్సీకి ఔట్సోర్సింగ్ ఉపాధి అవకాశాలు కల్పించడానికిసాగునీటిపారుదలశాఖలో అనుమతులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. హుజూర్ నగర్ కేంద్రంగా ఆ నియామక పత్రాలను అందజేస్తూ సొమ్ము చేసుకుంటుంది. ఒక్కొక్క ఉద్యోగానికి 1,50,000 నుండి 2,00,000 వరకు వసూళ్లకు పాల్పడుతున్నారు.ఔట్సోర్సింగ్ కార్మికులకు ఆ నియమక పత్రాలలో చివరన వర్కర్ పని సంతృప్తికరంగా లేకపోతే ఎలాంటి నోటీసులు లేకుండా తొలగిస్తామని పేర్కొన్నారు.

అంటే చిన్న చిన్న పొరపాట్లను చూపి తొలగించి,ఇలా ఎన్నిసార్లైనా ఈ పోస్టులను అమ్ముకోవడానికి వీలుగా . ఆ కార్మికుడి ఉపాధికి దెబ్బతీసినట్లే. ఇంత జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు జిల్లాలో ఔట్సోర్సింగ్ పాలక వ్యవస్థ వ్యవహరిస్తుంది. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గంలో ఇలాంటి ఘటనలు జరగడం దుర్మార్గం. ఇప్పటికే ఉత్తమ్ కుమార్ రెడ్డికి లిఫ్ట్ వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని, తమని పనిలో కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ వేడుకున్న కనికరం లేకుండా నిర్ధాక్షణంగా ఉద్యోగం నుండి తొలగించడం కార్మిక వర్గంలో కోపాన్ని రగిలిస్తుంది.

ఎన్నో ఏండ్ల నుండి నైపుణ్యం కలిగిన వర్కర్స్ అతి తక్కువ వేతనాలకు పని చేశారు. భవిష్యత్తులో జీతాలు పెరుగుతాయని, ఉద్యోగ భద్రత వస్తుందని, ఎంతో ఆశతో పని చేస్తున్నారు. కానీ చట్టాలను, రూల్స్ తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా వ్యవహరించడం కార్మిక వర్గానికి నష్టకరమైంది.ప్రజాప్రతినిధులు ప్రజల అభీష్టం మేరకు,అందరికీ ఆమోదయోగ్యంగా ఉండే విధంగా తమ విధానాలు రూపొందించుకోవాలి కానీ కార్మికుల ఉపాధిని దెబ్బతీయడం అన్యాయమైనది.

కొత్తగా తేజా ఏజెన్సీ ద్వారా నియమకాలు చేపడుతున్న వారిని తక్షణమే విరమించుకోని అనేక సంవత్సరాల నుండి పని చేస్తున్న వాచ్మెన్, లస్కర్, పంప్ ఆపరేటర్లను యధావిధిగా కొనసాగించాలి. ప్రభుత్వం పై విమర్శలను,వ్యతిరేకత ను తగ్గించుకోవాలంటే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తక్షణమే ఈ విధానాన్ని వెనక్కి తీసుకోవాలి. లేనిపక్షంలో లిఫ్ట్ వర్కర్స్ ఉద్యమాలకు సిద్ధమయ్యారు.


**గంట నాగయ్య**
**ఐఎఫ్ టి యు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి**
**9493484188**






## డాక్టర్ సోమశేఖర్ కు 'భారత సేవారత్న' పురస్కారం

**తొర్రూరు, విశాలభారతి:**

వైద్యరంగంలో చేసిన విశేష సేవలకు గాను తొర్రూరు వాసి, ప్రముఖ వైద్యుడు డాక్టర్ జిలుకర సోమ శేఖర్ కు అరుదైన గౌరవం దక్కింది.సోమశేఖర్ వైద్యరంగంలో చేసిన విశేష కృషికి గుర్తింపుగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఫర్ సోషల్ జస్టిస్ సంస్థ 'భారత సేవా రత్న' పురస్కారాన్ని ప్రధానం చేసింది. తాజాగా హనుమకొండ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్మన్ జి. శ్రీనివాసరావు సోమశేఖర్ కు పురస్కారాన్ని అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచడం, కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి వైద్యం అందించడం, ఆరోగ్యశ్రీ చికిత్సలు, క్లిష్టమైన ఆపరేషన్లను విజయవంతం చేయడంలో సోమశేఖర్ కు మంచి పేరు ఉంది. పేద ప్రజలపై ఆయనకున్న ప్రేమ, సేవ చేయాలనే ప్రగాఢ వాంఛ, జీవనయానం ఎందరికో ఆదర్శప్రాయం. బడుగు జీవులు, చుట్టూ ఉన్న గ్రామీణ, పట్టణ ప్రాంత పేదలు వైద్యం కోసం డాక్టర్ సోమశేఖర్ నే ఆశ్రయిస్తుంటారు. సాధారణ జీవితం గడిపే ఈయనకు భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. మురికివాడలో వైద్య సేవలు అందించినందుకు గాను గతంలో కేంద్ర ప్రభుత్వం నుంచి భారత జ్యోతి పురస్కారం, ప్రభుత్వం తరపున కలెక్టర్ల చేతుల మీదుగా పురస్కారాలు, పలు సంస్థల నుంచి అవార్డులు అందుకున్నారు.



## పేటలో ఘనంగా సూర్యాపేట సమైఖ్య క్రిస్మస్

**సూర్యాపేట, విశాల భారతి**

జిల్లా కేంద్రం లోని స్థానిక మన్నా చర్చ్ బిషప్ డా సాల్మాన్ రాజు నివాసం లో సూర్యాపేట పాస్టర్స్ పెలోషిఫ్ గౌరవ సలహాదారులు బిషప్ సాల్మన్ రాజు ఆధ్వర్యంలో సూర్యాపేట సమైఖ్య క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి పెట్టున్నారు. అనంతరం బిషప్ సాల్మాన్ రాజు సూర్యాపేట పట్టణ నియోజకవర్గ ప్రముఖ దైవజనులందరికి పూల బొకే, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్బంగా రెవ. డా. యం. ప్రభుదాసు (బాప్టిస్ట్ చర్చ్ సూర్యాపేట ) మాట్లాడుతూ సమస్థలు, సంఘ, పెలోషిఫ్ ల బేధములు లేకుండా సమిష్టి తో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా క్రీస్తు ప్రేమను చాటలని, సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు! ఎంత మనోహరము!అనీ అన్నారు. ఈ కార్యక్రమం లో రెవ. డా శాంసంగ్ మామిడి,రెవ. డా జాన్ మార్కు,రెవ. బి. జవహర్ పాల్,బిషప్ దుర్గం ప్రభాకర్,బ్రదర్ యం. ప్రభుదాస్,రెవ. ఇంజమూరి గాబ్రియేల్, రెవ. మిట్టగడుపుల హాజర్య, బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు,రెవ. జి. బాలాజీ నాయక్,రెవ. జి. బాబురావు, రెవ. డా. ధరవత్ లాకు నాయక్, రెవ. డా పంది మార్కు, పాస్టర్ యం రూబెన్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
12.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


vishalabharathi Telugu Daily

## వాయిల సింగారం వివో ఎన్నిక వాయిదా



**అనంతగిరి, విశాలభారతి:**
మండల పరిధిలోని వాయిలా సింగారం గ్రామ వివో ఎన్నిక వాయిదా పడింది.నూతన వివో ఎన్నిక కొరకు బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం సభ్యులు ఎవరు హాజరు కాకపోవడంతో ఎన్నిక వాయిదా వేసినట్లు ఏపీఎం లక్ష్మి తెలిపారు.తిరిగి ఈనెల 27వ తారీఖున ఎన్నిక జరుగుతుందని అన్నారు.వివో ఎన్నికకు సంఘం సభ్యుల మెజారిటీ మేరకే జరుగుతుందని తప్పక సమావేశంలో హాజరై గ్రామ నూతన వివో ను ఎన్నిక చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి లక్ష్మి సంఘ బంధం అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

GENERAL NEWS

# టీచర్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**తొర్రూరు, విశాలభారతి:**
జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి చర్ల పాలెం ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ జిల్లా విద్యా శాఖ అధికారి రవీందర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసిన టీచర్స్ క్లబ్ తొర్రూర్ టీచర్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ అధ్యక్షతన జడ్.పి.హెచ్.ఎస్ చెర్లపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్, మరియు ఎగ్జామ్ మెటీరియల్, స్నాక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహబూ బాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవీందర్ రెడ్డి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ




తొర్రూర్ టీచర్స్ క్లబ్ వారు ప్రభుత్వ పాఠశా లలో ఉత్తమ ఫలితాల సాధనకై పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయమని, మంచి లక్ష్యాన్ని ఎన్ను కొని టీచర్స్ క్లబ్ వారు పనిచేస్తున్నందుకు వారిని అభినందించడం జరిగింది. మరియు స్టడీ మెటీరియల్ ఉపయోగించుకొని విద్యార్థు లు పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని, విద్యార్థులు చదువు మీద శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలు రావాలని, పదో తరగతి పరీక్షలపై విద్యార్థులకు అవగాహన పరచడం జరిగింది.పదో తరగతి విద్యార్థులు బెస్ట్ ప్రాక్టీస్ కింద పాఠశాలకు గైర్హాజరు కాకుండా ఉపాధ్యాయులు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్పర్సన్ రేగురి శ్రీదేవి, క్లబ్ కార్యదర్శి వెళిదే సురేష్ కుమార్, క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ రాయిపెల్లి యాకయ్య, మరియు టీచర్స్ క్లబ్ ప్రతినిధులు తోట రమేష్ , ఉపాధ్యాయులు జయపాల్ రెడ్డి, యాకూబ్, స్వర్ణలత కవిత పాల్గొన్నారు.



## జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం

**పాలకీడు, విశాలభారతి:**
మండలంలోని గుడుగుంట్ల పాలెం గ్రామం లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సబ్ సెంటర్ నందు టిబి క్షయవ్యాధి పరీక్షల స్క్రీనింగ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పున్న నాగిని మాట్లాడుతూ జ్వరం,తెమడతో కూడిన దగ్గు, తెమడలో రక్తం పడటం, అలసట,నీరసం,రా త్రిపూటచెమటలు, బరువు తగ్గడం, శారీరక ఆరోగ్యంలో ఆకస్మాత్తుగా మార్పు చాతిలో నొప్పి, గుల్లలు లేదా ఏదైనా వాపు రావటం ఇలాంటి లక్షణాలు ఎవరికైనా ఉంటే ఈ యొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లక్ష ణాలు ఉన్న వారి తెమడను పరీక్ష చేయడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్య క్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యా ధికారి,డాక్టర్ పున్న నాగిని, సిహెచ్ఓ ఎస్. శ్రీనివాస్, జి. విద్య, సూపర్వైజర్ డి. వెంకటే శ్వర్లు, జి ఎం. నరసయ్య, హెల్త్ అసిస్టెంట్ టి బి.ఎస్ టి ఎస్.మమత గ్రామ పెద్దలు తదితరు లు పాల్గొన్నారు.



## మండల సిఎం కప్ క్రీడలు ప్రారంభం

- **క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం**

**అనంతగిరి, విశాలభారతి:**
క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని తహశీల్దార్ హిమబిందు, ఎంపీడీవో షేక్ సుష్మా, ఎంఈఓ తల్లాడ శ్రీని వాసరావు అన్నారు. మండల పరిధిలోని శాం తినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సిఎం కప్ క్రీడలను వారు ప్రారం భించారు. ముందుగా కొద్దిసేపు కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం విద్యార్థులకు క్రీడల మీద అవగాహన కలిగించి, గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సాహించడంతో పాటు వారి నైపుణ్యా న్ని వెలికితీయాలానే ఉద్దేశ్యంతో సీఎం కప్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విద్యా ర్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన వారు జి ల్లా,రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండలానికి కీర్తి ప్రతిష్ఠ తీసుకురావాలని ఖంక్షసించారు. క్రీడల ద్వారా కూడా ఉద్యోగా లు సాధించవచ్చని సూచించారు. ఈ కార్య దర్శులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## మోహన్ బాబుపై చర్యలు తీసుకోవాలి

- **అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గరిడేపల్లి మురళి**



**అనంతగిరి, విశాలభారతి:**
హైదరాబాద్ నగరంలో న్యూస్ కవరేజ్ చేస్తున్న జర్నలిస్టులపై దాడి చేసిన సినీ నటుడు మంచు మోహన్ బాబు పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గరిడేపల్లి మురళి ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాపై రో జురోజుకు దాడులు పెరుగుతున్నాయని వీటిని ప్రభుత్వం సీరియస్ గా తీసుకొని మీడియాపై దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టులు ప్రజల సమస్యలు వెలికితీస్తుంటే తట్టుకోలేని కొందరి వ్యక్తులు జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలాంటి వారి పట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని జర్న లిస్టులపై దాడులు జరిగితే శిక్షలు కఠినంగా ఉంటాయని భయం వారిలో ఏర్పడే విధంగా చట్టాలు చేయాలని ఆయన కోరారు.



## బ్లూ ఇండియా పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**డోర్నకల్ ,విశాలభారతి:**
మరిపెడ మండల కేంద్రంలోని శ్రీ భార్గవ ఫంక్షన్ హాల్ లో 15తారీఖున జరగబోయే భారీ బహిరంగ సభకు తరలివచ్చి, విజ యవంతం చేయాలని బ్లూ ఇండియా పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జీ బానోతు లింగన్న నాయక్ పిలుపునిచ్చారు. ఆర్ అండ్ బి అతిది గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్లూ ఇండియా పార్టీ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా బానోతు లింగ నాయక్ మా ట్లాడుతూ బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనారిటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాయమాటలతో పబ్బం గడుపుతుంది. ఎస్సి, ఎస్టి, మైనార్టీల చేత స్థాపించబడలేదు అన్నారు. ఓసీల చేత స్థాపించబడ్డాయి అన్నారు మన కులాల వర్గాల చేత స్థాపించబడ్డ ఏకైక పార్టీ బ్లూ ఇండియా పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లూ ఇండియా పార్టీ మహబూబాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ సునావత్ బాలు నాయక్, భూక్యా బిచ్చా నాయక్, మోహన్ నాయక్, కుమార్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.



## మేలైన యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

- **జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న**

**డోర్నకల్, విశాలభారతి:**
ఉద్యాన పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడి సాదించ వచ్చునని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. బుదవారంఉద్యానవన అధికారి, మండల ఉద్యాన అధికారులతో కలిసి కురవి, డోర్న కల్, మహబూబాబాద్ మండలాలలో పలు గ్రామాలలో సాగు లో వున్న పలు ఉద్యాన పంటలు, కూరగాయలు, మామిడి, జామ, బొప్పాయి,ఆయిల్ పామ్ పంటలను సం దర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులుకు పలు సాంకేతిక సూచనలు తెలిపారు.



## విద్యార్థులు సాహితీవేత్తలుగా, కావులుగా ఎదగాలి

- **ఎంఈఓ ఇంజమూరి కాటయ్య**

**పాలకీడు, విశాలభారతి:**
విద్యార్థులు సాహిత్యం పై మక్కువ కలిగి ఉండి, సాహితీవేత్తలుగా, రచయితలుగా, కవులుగా,ఎదిగి భారతదేశ సాహిత్యాన్ని,భ విష్యత్ తరాలకు అందించాలని పాలకీడు ఎంఈఓ ఇంజమూరి కాటయ్య అన్నారు. పాలకీడు మండల కేంద్రంలోని స్థానిక జడ్. పి.హెచ్.ఎస్ లో ప్రముఖ కవి రచయిత సుబ్ర హ్మణ్య భారతి జయంతి వేడుకలు ఆయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులం దరూ భాషా, సంస్కృతి పరిరక్షణలో భాగ స్వాములై, సుబ్రహ్మణ్య భారతి స్ఫూర్తితో సాహిత్య రంగంలో రాణించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్ ,స్వప్న, శ్రీనివాస్ రెడ్డి, సైదులు, రెహమతునిస, నరేష్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి గణిత ప్రతిభ పరీక్ష విజయవంతం

- **తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభ పరీక్ష**

**కోదాడ, విశాలభారతి:**
తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గణిత ప్రతిభ పోటీ పరీక్షలను కోదాడ పట్టణంలోని బాలుర హైస్కూల్ లో గణిత ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు మండల ఉపేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా 12 మండలాల్లోని 60 మంది వి ద్యార్థులు ఈ పోటీ పరీక్షల్లో పాల్గొన్నారు. పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వి ద్యార్థులకు గణిత ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి సలీం షరీఫ్ లు మెమొంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. జిల్లాస్థాయి పోటీలో వి జేతలుగా నిలిచిన విద్యార్థులు డిసెంబర్ 22న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలు ఉత్తమ్ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోటే శ్వరరావు, మండల విద్యాధికారులు సలీం షరీఫ్, శ్రీనివాసరావు, గురవయ్య, వెంకటే శ్వర్లు, ఉపేందర్, ప్రసాద్, ధనమూర్తిఅన్ని మండలాల బాధ్యులు పాల్గొన్నారు. విజేత లుగా ఇంగ్లీష్ మీడియం విభాగంలో సురేష్, మౌనిక, తెలుగు మీడియం పల్లవి, సమీరా, రెసిడెన్షియల్ విభాగం వరుణ్ తేజ, రోహిణి లు ఆరుగురు రాష్ట్ర స్థాయిలో పాల్గొన్నారు.



## నష్ట పరిహారం గురించి ఆర్డిఓ రైతులతో సమావేశం

**పాలకీడు, విశాలభారతి:**
జాన్ పహాడ్ గ్రామ సచివాలయంలో నేడు కృష్ణానది లిఫ్ట్ నిర్మాణంలో భూసేకరణలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహా రం గురించి సంబంధిత రైతులతో హుజూ ర్నగర్ ఆర్డిఓ కే శ్రీనివాసులు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు పాల్గొని రైతులకు ఎక్కువ మొత్తంలో నష్టపరిహారం ఇవ్వాలని ఆర్డిఓ కి విజ్ఞప్తి చేశారు. అవసర మైతే నష్టపరిహారం పెంచే విషయమై రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి విన్నవించి, నష్టపరిహారం పెంచే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్ర మంలో పాలకవీడు ఎమ్మార్వో కమలాకర్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ వూట్ల వెంకటేశ్వర్లు, రైతులు కూరపాటి కోటయ్య, కాటూరి పుల్లారావు, కొల్ల సైదయ్య, కొల్ల నాగేశ్వరరావు, నాగేల్ల సైదయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకోవాలి

**తొర్రూరు, విశాలభారతి:**
ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొం దించుకోవాలని ప్రగతి సేవా సమితి క్లస్టర్ ఇంచార్జ్ చెడుపాక వెంకన్న అన్నారు. ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా వెంకన్న మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత కష్టపడి సంపా దించిన వాటికి విలువను, గుర్తింపును తీసుకవస్తుందన్నారు. భవి ష్యత్ ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రతి వ్యక్తి లింగ బేధం లేకుండా వయసు సంబంధం లేకుం డా,దుబార ఖర్చులు తగ్గించుకొని పొదుపు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, కొనియాడారు, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆర్థిక అసమానత తొలిగి పో తాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సమితి మండల కో ఆర్డినేటర్ ఇండ్ల వెంకటే శ్వర్లు,విలేజి కోఆర్డినేటర్లు దేశబోయిన యా కలక్ష్మి,బంగారి రాము, ఈదునూరి ప్రసాద్, వేల్పుల యాకన్నలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మీద విషం చిమ్మడం హాస్యాస్పదం

**- బేతం రామకృష్ణ మాజీ వైస్ ఎంపీపీ**

**మణుగూరు, విశాలభారతి:**
ఎన్నికల ముందు హడావుడిగా కొబ్బరికాయ లు కొట్టి శిలాఫలకాలు వేయించడమేనా.. అని మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడు తూ ఎన్నికల ముందు ఓట్ల కోసం హడావుడి గా కొబ్బరికాయలు కొట్టి శిలాఫలకాలు వేసి గ్రాంటు లేకుండా ప్రజలను మోసం చేస్తే ప్రజలు తెలుసుకోలేరన్నది మీ మూర్ఖత్వం అని అన్నారు. ఎస్సీ లకు 3 ఎకరాల భూమి, దళితబంధు పేరుతో దళితులను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ ది గొర్రెలను ఇస్తా అంటే పాపం యాదవులు పుస్తెలు తాకట్లు పెట్టి డిపాజిట్లు కట్టించుకున్న ఘనత బిఆ ర్ఎస్ పార్టీది, అని, వసూలు చేసిన డబ్బులు



యాదవ సోదరులకు న్యాయం చేసేందుకు తిరిగి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాని ది రైతులకు 26 లక్షల టన్నుల ఎరువులు ఉచితంగా ఇస్తామని మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ దే అని ఆయన తెలిపారు. కార్యక్ర మంలో యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్ల పల్లి నరేష్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు బచ్చు వెంకటరమణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గొడ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
12.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



## ఈనెల 16న ఉచిత కంటి వైద్య శిబిరం

**ఆమనగల్లు, విశాల భారతి :**

ఆమనగల్లు మండల కేంద్రంలో ఈనెల 16న లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, పిఆర్ఓ పాషా ఒక ప్రకటన లో తెలిపారు. కంటి సమస్యలున్న వారు తమ గుర్తింపుకు సంబంధించి తమ ఆధార్, తో పాటు రేషన్ కార్డు, గుర్తింపు కార్డుతో ఈ శిబిరానికి హాజరై ఉచిత చికిత్సలు నిర్వహించుకోవాలన్నారు. ఆపరేషన్ అవసరం ఉన్న వారిని ఉచితంగా రామ్ రెడ్డి లయన్స్ ఆసుపత్రికి తీసుకెళ్తున్నట్లు అధ్యక్షులు లక్ష్మారెడ్డి, పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని వారు సూచించారు.



## మాల ధారణతో మరింత క్రమశిక్షణ

**ఆమనగల్లు, విశాలభారతి :**

నేటి సమాజంలో ప్రతి వ్యక్తి దైవభక్తి ఆచరణలో భాగంగా మాలధారణ దీక్షలో మనిషి మరింత క్రమశిక్షణ తోడ్పడుతుందని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. బుధవారం తలకొండపల్లి మండలం చేన్నారం గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో శివ స్వాముల ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రామ సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతో భక్తి శ్రద్ధలతో ఆంజనేయ స్వామి మాల వేసిన స్వాముల అంగరంగ వైభవంగా ఇరుముడి కార్యక్రమన్ని జరుపుకున్నారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు రమేష్‌నాయక్, చందు నాయక్,గురు స్వామి మాజీ మార్కెట్ డైరెక్టర్ రమేష్ నాయక్, శివ స్వాములు మల్లేష్, నరేష్, లచ్చు,శ్రీను,రేవంత్, శ్రీకాంత్,రామకృష్ణ, బుచ్చిరెడ్డి, చందు, శంకర్, సత్యనారాయణ, యాదయ్య, వెంకటయ్య, నిరంజన్, గోపి,నరసింహ, గ్రామ పెద్దలు మహిళలు యువకులు పాల్గొన్నారు.





## ఆటలలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించాలి

- క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడలు

**ఆమనగల్లు, విశాలభారతి**

గ్రామీణ విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు మండల స్పెషల్ అధికారి ఆదిలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ రాంపాల్ చెప్పారు. బుధవారం అమనగల్లు మండల స్థాయి క్రీడలను వైస్ చైర్మన్ దుర్గయ్య, కమిషనర్ వసంత, ఎంఈఓ పాండు, పిడి నజరిన్, మహమూద్ లతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆటలలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించాలని, క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, శరీరం దృఢంగా మారుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## పల్లె నా పల్లె పాట ఆవిష్కరించిన సినీ తార ఆయేషా పాటిల్

- పేటలో సందడి చేసిన సినీతార అయేషా పాటిల్
- 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్

**సూర్యాపేట, విశాల భారతి**

గ్రామీణ ప్రాంత స్థితిగతులను అక్కడి వాతావరణాన్ని చక్కగా పాట రూపంలో పల్లె నా పల్లె పాట చిత్రీకరించి ఆవిష్కరించడం అభినందనీయమని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. కలియుగంలో పట్నం, హరిహర వీరమల్లు చిత్రాల ఫేమ్ సినీనటి ఆయేషా పాటిల్ తో కలసి పల్లె నా పల్లె పాట ను బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. పల్లె నా పల్లె పాట చాలా బాగుందని పాటలో చిన్నారుల నటన అద్భుతంగా ఆకట్టుకుందన్నారు. పాటకు సంబంధించిన లిరిక్స్ తో పాటు మ్యూజిక్ డైరెక్షన్ అంత చక్కగా కుదిరిందని పల్లె వాతావరణం లో ఆ స్నేహాన్ని ఆనాటి స్థితిగతులను వివరిస్తూ చక్కగా పాట చిత్రీకరించారని కొనియాడారు. పల్లె నా పల్లె పాటను ప్రతి ఒక్కరు వీక్షించాలని కోరారు. అనంతరం సినీ తార ఆయేషా పాటిల్ చిన్నారులు ప్రజలతో కలసి సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. తాను గతంలో చేసిన చిత్రాలు ప్రస్తుతం చేయబోతున్న చిత్రాల విశేషాలను అభిమానులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్, పాట డైరెక్టర్ జెర్రిపోతుల రవి, నటీనటులు సుమలత, సుమశ్రీ, స్వప్నశ్రీ, ఎడిటింగ్ రామ్ రెడ్డి, గానం ఇమ్మడి అశోక్, మ్యూజిక్ బొబ్బిలి సురేష్, రమేష్, బెజగం ఫని, బజ్జూరి శ్రీనివాస్, వీరభద్రం, కుక్కదపు బిక్షం, కళ్యాణ్, సందీప్, ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.



## మోహన్ బాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- టియుడబ్ల్యూ జే ఐజేయు
- సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి

**సూర్యాపేట, విశాల భారతి**

కవరేజ్ కి వెళ్ళిన మీడియా ప్రతినిధుల పై అకారణంగా దాడి చేసి గాయపరిచి అసభ్య పదజాలంతో దూషించిన సినీ నటుడు మంచు మోహన్ బాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ అనుబంధం) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన చేసి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు వినతి పత్రం సమర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వృత్తి బాధ్యతగా కవరేజ్ కి వెళ్లిన మీడియా ప్రతినిధులను దూషించి దాడి చేయడం హేయమైన చర్య అని ఆయన అభివర్ణించారు. ఒక సీనియర్ నటుడుగా పద్మశ్రీ అవార్డు పొందిన నటుడు మోహన్ బాబు ప్రతి విషయంలో ఓర్పు వహించాలని ఆయన వివరించారు. కుటుంబంలోనే పరస్పర వివాదాలను పరిష్కరించుకోలేక బయటకు వచ్చారని, అలాంటప్పుడు ఒక సెలబ్రిటీ విషయంలో ఏమి జరుగుతుందని ఆదుర్దా సమాజానికి తెలియజెప్పే బాధ్యత మీడియాపై ఉంటుందన్నారు. సమన్వయ లోపం లేక కుటుంబ విషయాలను బహిర్గతం చేసుకున్న మోహన్ బాబు మరింత దుందుడుకుగా వ్యవహరించి కవరేజ్ కి వచ్చిన టీవీ9 ప్రతినిధి రంజిత్ తో పాటు ఎన్టీవీ, ఈటీవీ ప్రతినిధులపై కూడా దాడి చేయడం సిగ్గుచేటు అని, ఇలాంటి తలవొంపులు తెచ్చే విషయాల పట్ల మోహన్ బాబు ఓర్పుతో వ్యవహరించాల్సినీ మంచి మనసు ఉండాల్సి ఉండేదని ఆయన హితవు పలికారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మీడియా స్వేచ్ఛను హరిస్తూ మీడియా ప్రజలపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు.వృత్తి నిర్వహణలో ఉన్న జర్నలిస్టుల పట్ల దాడులు జరిగితే సంబంధిత వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించేలా చట్టంలో మార్పులు తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మీడియాపై దాడులు చేసిన వారిని సభ్య సమాజం నిలదీయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను తీసుకువచ్చి మీడియా వారిపై దాడి చేసిన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఇంకా టి యు డబ్ల్యూ జే ఐజేయు సూర్యాపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లికార్జున్, రెబ్బ విజయకుమార్ లు మాట్లాడారు. ఇంకా ఈ నిరసన ప్రదర్శన కార్యక్రమంలో విలేకరులు తండు వెంకటేష్, మధు, వేణుమాధవ్, జనార్ధన చారి, పాషా, పల్లె మణి బాబు, రామచంద్ర రాజు, వెంకటేష్, విక్రం, జహీర్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగ, వైద్య, డ్రగ్స్ తదితర సమస్యల పరిష్కారంకై ఛలో అసెంబ్లీ

- పివైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి

**సూర్యాపేట, విశాల భారతి**

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా కోశాధికారి బండి రవి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు ఎండమావిలా మారాయని అన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి నిర్బంధం కొనసాగించింది దాని ఫలితంగా ఆ ప్రభుత్వానికి యువకులు, ప్రజలు బుద్ధిచేప్పి కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారని తెలిపారు.కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యం ప్రజలకు దూరం అయిందని, ప్రైవేట్ వైద్యం భారంగా మారిందని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ ల్లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు ప్రైవేట్ వైద్యానికి వెళ్తే ప్రజలను పీల్చి పిప్పి చేస్తూ దోపిడీ చేస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వ హాస్పిటల్ లో అన్నిరకాల మందులు, టెస్టులు అందుబాటులో ఉంచాలని, ఖాళీగా ఉన్న డాక్టర్స్, నర్స్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నిరుద్యోగ సమస్య పరిష్కారం కాలేదని సంవత్సరం కాలంలో కేవలం 30వేల పోస్టులను మాత్రమే భర్తీ చేశారని అన్నారు. ఇంకా రెండు లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటి అన్నిటికి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలని, దీనిపై అసెంబ్లీలో చర్చ జరిపి ఉద్యోగ ఖాళీలపై శ్వేత పత్రం విడుదల చేసి భారీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించిన హామీ నీటి బుడగలా మారిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి, మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయని, 90 శాతం మంది యువత వీటి మూలంగా జీవితాలను కోల్పోతున్నారని, డ్రగ్స్, గంజాయి, మద్యం అమ్మకాలలో దేశంలో తెలంగాణ మూడో స్థానంలో ఉన్నదని అన్నారు. ఈ మూడు సమస్యలపై అసెంబ్లీలో చర్చించి పరిష్కారం చేయాలని లేకుంటే ఈ నెల 16న పివైఎల్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి చేపడుతామని హెచ్చరించారు. ఈ ముట్టడిలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ డివిజన్ నాయకులు దండి ప్రవీణ్, పెద్దింటి అశోక్ రెడ్డి, వీరబోయిన లింగయ్య, దూదిపల ప్రవీణ్, మల్సూర్ నాయక్, ముస్కుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ఇస్కాన్ ఆధ్వర్యంలో గీతా జయంతి వేడుకలు

**బాల్కొండ, విశాలభారతి**

ఇస్కాన్ ఆధ్వర్యంలో బుధవారం భీంగల్ పట్టణంలోని మోక్షనంద ఆశ్రమంలో గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఇస్కాన్ ప్రభూజి సుందర రుపదాస్ మాట్లాడుతూ ప్రపంచంలోనీ అత్యుత్తమ పవిత్ర గ్రంథం భగవద్గీత "గీ"అనే అక్షరం త్యాగాన్ని బోధిస్తుంది. "త" అనే అక్షరం తత్వాన్ని అంటే ఆత్మ స్వరూపాన్ని ఉపదేశిస్తుందని తెలిపారు. భగవద్గీత మహాభారతం యుద్ధానికి ఆదిలో ఆవిర్భవించింది. దాయాధులైన కౌరవ పాండవులు రాజ్యాధికారం కోసం యుద్ధానికి సిద్ధమయ్యారు. భగవద్గీతలోని మొత్తం 18 అధ్యాయాలు ఉన్నాయి. ఒక్కొక్క అధ్యాయాన్ని ఒక్కొక్క "యోగము" అని చెబుతారు. వీటిలో 1 నుండి 6 వరకు అధ్యాయాలను కలిపి "కర్మషట్కము" అని అంటారు.7 నుండి 12 వరకు అధ్యాయాలను "భక్తి షట్కము "అని అంటారు.13 నుండి 18 వరకు "జ్ఞాన షట్కము"అంటారు అని తెలిపారు. అలాగే పాఠశాల విద్యార్థి విద్యార్థులచే నాట్య నృత్యాల కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నంద గోపాల ఆనంద్ దాస్,రాజేంద్రప్రభు,ఉషశ్రీ దేవి దాసి, శ్రీనివాస్, దత్తు, లక్ష్మీ నారాయణ, శివ, సనాతన, నరేష్, గంగాధర్,నవీన్,ప్రశాంత్,రాజేందర్,బాపూరావు,లింబాద్రి, మతాజీలు,సుమారుగా 200 మందికి పైగా హరే కృష్ణ భక్తులు పాల్గొన్నారు.


## అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్, జేసీబీ సీజ్

- సిఐ జగదీష్

**ఆమనగల్లు, విశాలభారతి :**



మాడుగుల మండలం అందుగుల శివారులోని ఎర్రకుంట చెరువు నుంచి మంగళవారం రాత్రి అక్రమంగా ఎర్రమట్టి తవ్వి తరలిస్తున్న జేసీబీ, ట్రాక్టర్ను సీజ్ చేసినట్లు సీఐ జగదీష్ చెప్పారు. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు గమనించి వారిని ప్రశ్నించగా ఎలాంటి అనుమతులు లేకపోవడంతో వాటిని సీజ్చే సినట్లు ఆయన పేర్కొన్నారు. జెసిపి డ్రైవర్ సంజీవ్, ట్రాక్టర్ డ్రైవర్ సాయి రెడ్డి లపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక, మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



## ఇండియా వన్ ఏటీఎం చోరీకి విఫలయత్నం

**ఆమనగల్లు, విశాల భారతి :**

ఆమనగల్లు పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ ఆవరణలో ఉన్న ఇండియా వన్ ఏటీఎం ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసేందుకు వెళ్లి విఫలమయ్యారు. దీనికి సంబంధించి ఆమనగల్లు ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బస్టాండ్ లో ఉన్న ఏటీఎం వద్దకు గుర్తుతెలియని వ్యక్తి వచ్చి సేఫ్ లాకర్ ను విరగొట్టేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. విషయం తెలుసుకున్న ఎస్సై వెంకటేష్ క్లూస్ టీం తో ఏటీఎం వద్దకు వెళ్లి పరిశీలించి ఆధారాలు తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
12.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# సినీ నటుడు మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలి

- జర్నలిస్టులకు భేషరతుగా క్షమాపణ చెప్పాలి
- రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి

సూర్యాపేట, విశాలభారతి

వార్తల కవరేజీ కోసం వెళ్ళిన మీడియా ప్రతినిధులపై అకారణంగా దాడి చేసి గాయపరిచి నోటికొచ్చినట్లు అసభ్యకరంగా మాట్లాడి మీడియాను దూషించిన సినీ నటుడు మంచు మోహన్ బాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా జర్నలిస్టు సమాజానికి క్షమాపణ చెప్పాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ నాయకులు బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఐజి సత్యనారాయణ ను కలిసి వినతి పత్రాన్ని అందించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ వృత్తిలో భాగంగా బాధ్యతగా కవరేజ్ కి వెళ్లిన జర్నలిస్టుల పైన దూషించి దాడి చేయడం మీడియా హక్కులను కాలరాయడమే అన్నారు. దీన్ని హేయమైన చర్యగా తాము భావిస్తున్నామని యాదగిరి తెలిపారు. ఇంట్లో వాళ్ల మీద చూపించినట్లుగా మీడియా పైన చూపించి విరుచుకు పడితే తగిన మూల్యం చెల్లించక తప్పదని యాదగిరి హెచ్చించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు మోహన్ బాబుపై తీసుకోవాలని జర్నలిస్టు సమాజానికి క్షమాపణ చెప్పించి దాడిలో గాయపడ్డ జర్నలిస్టులను పరామర్శించాలని డిమాండ్ చేశారు. కుటుంబంలోనే పరస్పర వివాదాలను పరిష్కరించుకోలేక బయటకు వచ్చారని, అలాంటప్పుడు ఒక సెలబ్రిటీ విషయంలో ఏమి జరుగుతుందని ఆదుర్దా సమాజానికి తెలియజెప్పే బాధ్యత మీడియాపై ఉంటుందన్నారు. సమన్వయ లోపం లేక కుటుంబ విషయాలను బహిర్గతం చేసుకున్న మోహన్ బాబు మరింత దుడుకుగా వ్యవహరించి కవరేజ్ కి వచ్చిన టీవీ9 ప్రతినిధి రంజిత్ తో పాటు ఎన్టీవీ, ఈటీవీ ప్రతినిధులపై కూడా దాడి చేయడం మోహన్ బాబు కు మీడియా పైన ఉన్న గౌరవం ఇదేనా మీడియా పైన ఏ మాత్రం అతనికి అవగాహన లేదు అనుకోవాల్సి వస్తుందని తెలిపారు. మీడియా స్వేచ్ఛను హరిస్తూ మీడియా పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. వృత్తి నిర్వహణలో ఉన్న జర్నలిస్టుల పట్ల దాడులు జరిగితే సంబంధిత వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించేలా చట్టంలో మార్పులు తీసుకురావాలని ఆయన యాదగిరి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌసుద్దీన్, రాష్ట్ర కోశాధికారి కొరివి సతీష్ యాదవ్, సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి తిరుపతి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## మత సామరస్యాన్ని చాటుకున్న అబ్దుల్ రషీద్

బాల్కొండ,విశాలభారతి

భీంగల్ మండలం బడాభీంగల్ గ్రామంలోని శివాలయంలో బడా భీంగల్,భీంగల్ గ్రామానికి చెందిన 35 మంది అయ్యప్ప దీక్ష తీసుకొని నిత్యం పూజలు నిర్వహిస్తున్న వారికి ముస్లీం సోదరుడు అబ్దుల్ రషీద్ అన్నదానం ఏర్పాటు చేశారు.మత సామరస్యాన్ని చాటుకున్న సోదరుడు అబ్దుల్ రషీద్ ని ప్రజలు అభినందించారు.



# తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రెండవ రోజు నిరవధిక సమ్మె

నల్గొండ, విశాల భారతి

సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయము ముందు తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ రెండవ రోజు కూడా నిరవధిక సమ్మెకు కొనసాగించారు. విద్యాశాఖలోని సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులుగా రాష్ట్ర వ్యాప్తంగా 19300 మంది, నల్గొండ జిల్లాలో దాదాపుగా 1100 మంది వివిధ విభాగాలుగా పనిచేస్తున్నారు. గత 20 సంవత్సరాలుగా విద్యాశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ ఉన్నారు. సరైన వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నారు. గత సంవత్సరం అంతా 13/09/2023 న హన్మకొండలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు విద్యా శాఖ లోని సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల అందరిని రెగ్యులర్ చెయ్యాలని ఆ లోపు తక్షణమే పే స్కెల్ అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు.20 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో శ్రమ దోపిడీకి గురి అవుతున్నామని, మా విలువైన జీవిత కాలం మొత్తం ప్రభుత్వాలు దోచుకున్నాయని, పెరిగిన నిత్యావసర ధరల వలన బ్రతకలేక చస్తున్నామని ఆవేదన, భారత దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చెయ్యాలని వేడుకుంటున్నారు.



**న్యాయమైన డిమాండ్లు:**

1. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి. అప్పటివరకు పే స్కేల్ అమలు చేయాలి.
2. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలి.
3. సమగ్ర శిక్ష ఉద్యోగులలో 61 సంవత్సరాల నుండి పదవి విరమణ చేసిన వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలి.
4. ప్రభుత్వ, విద్యాశాఖ నియామకాలలో వెయిటేజ్ కల్పించాలి.
5. సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ రి ఎంగేజ్ విధానాన్ని ఎత్తివేయాలి.

1100 ఉద్యోగులలో దాదాపుగా 800 మంది ఉద్యోగులు ఈ కార్యక్రమానికి ప్రతిరోజు హాజరవుతూ ప్రభుత్వం హామీ ఇచ్చేవరకు మా నిరవధిక దీక్షను ఇలాగే కొనసాగిస్తామని సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ మరియు బొమ్మగాని రాజులు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వాణాలు రాష్ట్ర ప్రతినిధులుగా రాష్ట్ర అసోసియే ప్రెసిడెంట్ క్రాంతికుమార్ గారు, రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మహేందర్ గారు, గౌరవ సలహాదారులు డి. నీలాంబరి పాల్గొన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్ కొండ చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి, కోశాధికారి పుష్పలత, సాయిల్, ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు.,ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు, డిసిటిసిడిపి శంకర్ గౌడ్ మద్దతు తెలిపారు.



# అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

- సత్యనారాయణ ఐపీఎస్, ఐజి, మల్టి జోన్-II

సూర్యాపేట, విశాలభారతి

జిల్లాల సందర్శనలో భాగంగా మల్టీజోన్II ఐజి, సత్యనారాయణ ఐపిఎస్ బుధవారం సూర్యాపేట జిల్లాకు రావడం జరిగింది. ముందుగా కోదాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. అనంతరం జిల్లా ఇంచార్జి ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీ లు రవి, శ్రీధర్ రెడ్డి లతో కలిసి సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు సూర్యాపేట సబ్ డివిజనల్ పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించడం జరిగినది. పిడిఎస్ బియ్యం, ఇసుక, గుట్కా, గంజాయి లాంటి వాటితో అక్రమ వ్యాపారాలు చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఐజి ఆదేశించారు. ఇలాంటి అక్రమ వ్యాపారాలపై రాష్ట్ర ప్రభుత్వం చాలా కృతనిశ్చయంతో ఉన్నదని వీటిని సమూలంగా నిర్మూలించాల్సిన బాధ్యత పోలీసు శాఖపై ఉందని, సిబ్బంది సమన్వయంతో టీం వర్క్ గా పని చేయాలని తెలిపారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించినారు. జిల్లాలో అక్రమ వ్యాపారాలను నిరోధించడానికి పోలీసు శాఖ పటిష్టంగా పని చేస్తున్నదని అన్నారు. సరిహద్దు వెంట చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేస్తున్నామని తెలిపినారు. ప్రభుత్వ పంపిణీ బియ్యమును అక్రమ వ్యాపారం చేయడం, ఇసుక అక్రమ రవాణా, గుట్కా వ్యాపారం, గంజాయి రవాణా వినియోగం, జూదం లాంటి వి సమాజానికి హానికలిగించేవి అని వీటి నివారణకు పని చేస్తున్నామని అన్నారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాలో అలవాటుగా నేరాలకు పాల్పడ్డ నరసింహారావు, జగదీష్ అనే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేశామన్నారు. బియ్యం అక్రమ రావణాతో అనుమానం ఉన్న 6 గురు వ్యక్తులను తీసుకొచ్చి ఎస్పీ ఆధ్వర్యంలో విచారణ చేస్తున్నామని అన్నారు. ఇసుక అక్రమ రవాణాపై కేసులు నమోదు చేసి బైండోవర్ చేస్తున్నామని తెలిపారు. అక్రమ రవాణాకు సహకరిస్తే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయన్నారు. గంజాయి రవాణా, వినియోగం, అమ్మకం చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నామని, కౌన్సెలింగ్ ఇస్తున్నామని తెలిపినారు. సన్న వరి కి ప్రభుత్వం బోనస్ ఇస్తున్న సందర్భంగా వరిధాన్యంకు సంభందించి ఇతర సిబ్బందితో సమన్వయంతో పని చేస్తూ మన రాష్ట్రంలోకి ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా చేస్తున్నామన్నారు. ఈ సమావేశం నందు నల్గొండ జిల్లా ఎస్పీ ఇంచార్జ్ సూర్యాపేట ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీ లు రవి శ్రీధర్ రెడ్డి, సీఐ లు, ఎస్ఐ లు ఉన్నారు.

**గ్రూప్ -II పరీక్షకు పటిష్ట బందోబస్తు:**

ఈనెల 15వ, 16వ తేదీలలో నిర్వహించనున్న గ్రూప్ 2 పరీక్షకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు జిల్లా పోలీస్ కార్యాలయం నుండి సత్యనారాయణ ఐపిఎస్, ఇంచార్జ్ ఎస్పి శరత్చంద్ర పవర్ ఐపీఎస్, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు గారు హాజరయ్యారు. జిల్లాలో సూర్యాపేట పట్టణంలో 30 పరీక్షా కేంద్రాలు, కోదాడ పట్టణంలో 19 పరీక్షా కేంద్రాలు ఉన్నాయని ఐజీ తెలిపినారు, అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# నాపై కేసులు కొట్టేయండి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

పుష్ప 2 ప్రీమియర్ సందర్భంగా ఈ నెల 04న హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో జరిగి తొక్కిసలాటలో మహిళ చనిపోయిన ఘటనపై హీరో అల్లు అర్జున్ టీమ్ మీద, సంధ్య థియేటర్ యాజమాన్యం మీద కేసులు నమోదైన సంగతి తెలిసిందే. కాగా.. అల్లు అర్జున్, సంధ్య థియేటర్ ఓనర్ హైకోర్టును ఆశ్రయించారు. తనపై పెట్టిన కేసు కొట్టేయ్యాలంటూ అల్లు అర్జున్ పిటిషన్ దాఖలు చేయగా.. అసలు ఆ ఘటనతో సంబంధమే లేదంటూ సంధ్య థియేటర్ ఓనర్ కూడా పిటిషన్ దాఖలు చేశారు.

**అల్లు అర్జున్ పిటిషన్**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 బాక్సాఫీస్ దగ్గర రికార్డులు కొల్లగొడుతోంది. విడుదలైన అన్ని చోట్ల విజయవంతంగా ఆడుతూ.. ప్రేక్షకులకు పూనకాలు తెప్పిస్తోంది. అయితే.. ఇదే పుష్ప 2 ప్రీమియర్ మాత్రం ఓ విషాద ఘటనను మిగిల్చిన విషయం తెలిసిందే. ఆ ఘటన.. అటు పుష్ప 2 టీమ్‌ను, హీరో అల్లు అర్జున్‌ని, ఆ ఘటన జరిగిన సంధ్య థియేటర్ ఓనర్‌ని మాత్రం బాధపెడుతూనే ఉంది. డిసెంబర్ 04వ తేదీన జరిగిన ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడి ఇప్పటికీ ఆస్పత్రిలోనే ఉన్నాడు.

కాగా.. ఈ వ్యవహారంలో పలువురు ఇచ్చిన ఫిర్యాదులతో పాటు పోలీసులు కూడా అటు అల్లు అర్జున్ టీమ్ మీద, సంధ్య థియేటర్ యాజమాన్యం మీద పలు కేసులు నమోదు చేశారు. ప్రేక్షకుల భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంధ్య థియేటర్ మీద, థియేటర్‌కు వస్తున్నట్టు ముందస్తు సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అల్లు అర్జున్ టీమ్ మీద.. చిక్కడపల్లి పోలీసులు కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో.. అల్లు అర్జున్ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో అల్లు అర్జున్ పిటిషన్ దాఖలు చేశారు.

ఇదే విషయంపై సంధ్య థియేటర్ యాజమాన్యం కూడా హైకోర్టును ఆశ్రయించింది. పుష్ప 2 ప్రీమియర్ షో తొక్కిసలాటలో రేవతి మృతికి తమకు ఎలాంటి సంబంధం లేదని సంధ్య థియేటర్ యజమాని రేణుకా దేవీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రీమియర్ షో, బెనిఫిట్ షోలకు ప్రభుత్వమే అనుమతిచ్చిందని.. పైగా ప్రీమియర్ షో తాము నిర్వహించలేదని.. ఆ షోను డిస్ట్రిబ్యూటర్లే నిర్వహించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. అయినా తమ బాధ్యతగా బందోబస్తు కల్పించామన్నారు. అలాంటి తమపై తీవ్రమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. మరి.. అల్లు అర్జున్, సంధ్య థియేటర్ ఓనర్లు వేసిన పిటిషన్లపై హైకోర్టు ఎలా స్పందిస్తుందో చూడాలి.

ఇదిలా ఉంటే.. ఈ ఘటనపై ఇప్పటికే అటు హీరో అల్లు అర్జున్, పుష్ప 2 బృందం తీవ్ర సంతాపం వ్యక్తం చేయటంతో పాటు బాధిత



కుటుంబానికి బన్నీ తనవంతుగా రూ.25 లక్షల పరిహారాన్ని కూడా ప్రకటించారు. అవసరమైన సహాయాన్ని అందిస్తానని హామీ కూడా ఇచ్చారు. పిల్లాడి వైద్యానికి అయ్యే ఖర్చును కూడా భరిస్తామని అల్లు అర్జున్ భరోసా ఇచ్చారు. తమ బృందం ఎప్పటికప్పుడు ఆ కుటుంబంతో మాట్లాడుతోందని ఓ ప్రత్యేక వీడియో విడుదల చేశారు అల్లు అర్జున్.

# ఇంకెన్నాళ్ళు మండల పార్టీలో అగ్రకులాల పాలన

## 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా రెడ్లు

- ఈసారైనా బీసీ నేతలకు ఇవ్వాలని డిమాండ్
- బీసీలకు కాంగ్రెస్ పార్టీ పదవులిచ్చి గౌరవించాలి

విశాలభారతి, నూతనకల్:

దేశ వ్యాప్తంగా బీసీ ఎజెండా విస్తృతంగా చర్చ జరుగుతుంది. 2024 రాష్ట శాసన సభ ఎన్నికల్లోనూ బీసీ రాజకీయ ప్రాధాన్యతపై అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎజెండా చేర్చారు. కాంగ్రెస్ పార్టీ ఒక అడుగు ముందుకు వేసి కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించింది. కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కులగణన ద్వారా దేశంలో ఏ వర్గం ప్రజలు ఎంతమంది ఉన్నారో తెలుస్తుంది. తద్వారా రిజర్వేషన్లు ఫలాలు అందరికీ సమానంగా అందుతాయని అన్నారు.

అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో కులగణన తెర మీదకు వచ్చింది. ఫలితంగా రాష్టంలో, ఓబీసీలు, మహిళల సంఖ్యపై స్పష్టత రానున్నది. దీని ద్వారా



దేశ అభివృద్ధి, రాజకీయ స్థితిగతులు మారతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన చరిత్రలో నిలిచిపోనుందని కాంగ్రెస్ పార్టీ నేతలు అంటున్నారు.

ఆ కాంగ్రెస్ పార్టీలోనే బీసీలకు అన్యాయం జరుగుతుందనీ నూతనకల్ మండల ప్రజల అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నూతనకల్ మండల అధ్యక్ష బాధ్యతల్లో గత 30 ఏళ్లుగా రెడ్డి నేతలే ఉంటున్నారు. నూకల జగన్ రెడ్డి 15 సం"రాలు నాగం సుధాకర్ రెడ్డి 15 సం"రాలు ఉన్నారు.ఈసారైనా బీసీ కులాలకు చెందిన వారికి ఇవ్వాలని మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, బీసీ నేతలు గొంతెత్తుతున్నారు. కాంగ్రెస్ అధిష్టానం కూడా అదే కోరుకుంటుందని అందులో భాగంగానే టిపీసిసి బాధ్యతలు మహేష్ కుమార్ గౌడ్ కి ఇచ్చారని తెలిపారు. జనాభాలో తామెంతో ఉన్నా కానీ తమ కంటే తక్కువ శాతం ఉన్న రెడ్డి కులానికి చెందిన వారికి ఇవ్వడం సరైన నిర్ణయం కాదని ఆ పార్టీ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

`గత 40 సంవత్సరాలుగా రెడ్డి వర్గానికి కేటాయించడం పై బీసీ నేతలు అలక చెందినట్లున్నారు. ఏది ఏమైనా త్వరలో జరగబోయే మండల పార్టీ కమిటీలో బీసీ కులానికి చెందిన వ్యక్తికి పార్టీ అధ్యక్ష బాధ్యతలు కేటాయించాలని బీసీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. బీసీలకు నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ బీసీ లకు కేటాయించి న్యాయం చేస్తారని బీసీలు ఆశిస్తున్నారు. త్వరలో జరగబోయే కమిటీలో మళ్ళీ పాత పద్ధతి అనుసరించి పార్టీ మండల అధ్యక్ష పదవి బాధ్యతలు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి ఇస్తారా ? లేక బీసీలకు పెద్ద పీట వేస్తారా అనేది వేచి చూడాలి

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా

గురువారం,
12.12.2024
హైదరాబాద్



cinema updates

# బాలయ్య డైలాగ్‌తో కొత్త ప్రోమో అదిరింది



నందమూరి నటసింహం బాలకృష్ణ - బోయపాటి శ్రీను కాంబోలో తెరకెక్కుతోన్న లేటెస్ట్ మూవీ 'అఖండ 2' తాండవం. రీసెంట్‌గానే ఈ చిత్రం గ్రాండ్‌గా లాంఛ్ అయ్యింది. అయితే, ఈ సీక్వెల్ కు సంబంధించి తాజాగా మూవీటీమ్ అదిరిపోయే అప్డేట్ ఇచ్చింది. సినిమా షూటింగ్ ప్రారంభమైనట్లు తెలిపింది. అలాగే రిలీజ్ డేట్ ప్రోమోను కూడా విడుదల చేసింది. వచ్చే ఏడాది 2025 దసరా సందర్భంగా సెప్టెంబర్ 25న సినిమా రిలీజ్ చేయబోతున్నట్లు తెలిపింది.ఈ రిలీజ్ డేట్ ప్రోమోలో బాలయ్య సినిమా లాంఛ్ సమయంలో చెప్పిన డైలాగ్‌ను చూపిస్తూ, పవర్ ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌ను ప్లే చేసింది. ఇంకా ఈ వీడియోలో శివుడి తాండవం చేస్తున్నట్లు విజువల్స్‌ను గ్రాఫిక్స్ రూపంలో చూపించింది. ఇప్పటికే బాలయ్య మొదటి భాగంలో శివ భక్తుడిగా కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పుడు రెండో భాగంలోనూ ఆయన శివ భక్తుడిగా , మరింత పవర్‌ఫుల్‌గా కనిపించనున్నట్లు తెలుస్తోంది.పైగా నిజ జీవితంలోనూ బాలయ్య సంప్రదాయాలకు ఎంత విలువనిస్తారో తెలిసిందే. ఆయనకు దైవభక్తి చాలా ఎక్కువ. ఇప్పుడు అఖండ 2లో అలానే కనిపించనున్నారు. ఆచారాల కోసం పోరాడే, దేవాలయాలను, వాటి పవిత్రతను కాపాడే పాత్రలో ఆయన కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ పవర్‌ఫుల్ పాత్రకు బోయపాటి శక్తివంతమైన డైలాగులు రాస్తున్నారట.కాగా, 'అఖండ 2' సినిమా విషయానికి వస్తే, బాలయ్య బోయపాటి కాంబోలో వస్తోన్న 4వ సినిమా ఇది. సినిమాలో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కూడా ఓ కీలక పాత్రలో నటించనునన్నట్లు తెలుస్తోంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ప్రొడ్యూస్ చేస్తున్నారు. బాలయ్య కుమార్తె తేజస్విని సమర్పణలో ఈ చిత్రం భారీ స్థాయిలో రూపొందనుంది. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు.ఇప్పటికే విడుదలైన టైటిల్ థీమ్‌కు మ్యూజిక్ సెన్సేషన్ తమన్ అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ఇచ్చారు. ఇది విన్న నందమూరి ఫ్యాన్స్ టైటిల్‌కే ఈ రేంజ్‌లో ఇచ్చారంటే సినిమాకు ఏ రేంజ్‌లో ఇస్తారో, పూనకాలే అంటూ అంచనాలు పెంచేసుకున్నారు.

# స్పిరిట్.. ప్రభాస్ ఇలా ఉంటే అరాచకమే..



ప్రభాస్ ప్రతీ సినిమాతో కూడా పాన్ ఇండియా స్టార్‌గా తన క్రేజ్‌ని మరో స్థాయికి తీసుకువెళుతున్నాడు. ప్రస్తుతం ఏ హీరోకు లేనంత స్టార్ లైనప్ ఆయన సొంతం. నెవ్వర్ బిఫోర్ అనేలా కాంబినేషన్స్ సెట్ చేస్తున్నాడు. ఇక ప్రభాస్ త్వరలో స్టార్ట్ చేయబోయే కొత్త సినిమా 'స్పిరిట్' గురించి భారీ ఆసక్తి నెలకొంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇండస్ట్రీలోనే కాదు అభిమానులలోనూ భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ప్రభాస్ పోలీస్ గెటప్‌లో ఉన్న ఓ పిక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ పిక్‌ను ప్రభాస్ అభిమానులు ఏఐ టెక్నాలజీ ద్వారా క్రియేట్ చేశారు. ప్రభాస్ పోలీస్ యూనిఫార్మ్‌లో సిగరెట్ తాగుతూ స్టైలిష్‌గా కనిపిస్తున్న ఆ ఫోటో చూసిన మరికొందరు అభిమానులు 'స్పిరిట్'లో ఆయన లుక్ ఇదేనా? అని ఆశగా అడుగుతున్నారు. ఈ ఫోటోలో ప్రభాస్ స్టైలిష్ లుక్, పవర్ఫుల్ అటిట్యూడ్ స్పష్టంగా కనిపిస్తోంది. దీన్ని చూసిన అభిమానులు సోషల్ మీడియాలో పంచుకుంటూ మరింత వైరల్ చేసేస్తున్నారు. ఏదేమైనా వంగా దర్శకత్వంలో ప్రభాస్ ఇలా కనిపిస్తే మాత్రం అరాచకమే అనేలా కామెంట్స్ వస్తున్నాయి. ప్రస్తుతం ప్రభాస్ అనేక ప్రాజెక్ట్‌స్‌లో బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న 'ది రాజా సాబ్', 'సలార్ పార్ట్ 2', అలాగే హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న 'ఫౌజీ' షూటింగ్ దశలో ఉన్నాయి. ఇక వచ్చే ఏడాది 'స్పిరిట్' షూటింగ్ మొదలవుతుందని సమాచారం. ఇది ప్రభాస్ మొదటి పోలీస్ రోల్ కావడంతో ఆ పాత్రపై మరింత ఆసక్తి నెలకొంది. స్పిరిట్ గురించి ఇదివరకే వచ్చిన సమాచారం మేరకు, ఇది ఒక పవర్ఫుల్ కథతో, పోలీస్ డిపార్ట్‌మెంట్‌తో సంబంధం ఉన్న కథాంశంతో ఉంటుందని తెలుస్తోంది. సందీప్ రెడ్డి వంగా ఇప్పటికే 'అర్జున్ రెడ్డి', 'కబీర్ సింగ్' వంటి చిత్రాలతో దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన దర్శకత్వంలో ప్రభాస్ నటించబోయే ఈ సినిమా టాలీవుడ్ లోనే కాదు, పాన్ ఇండియా స్థాయిలో కూడా భారీ అంచనాలు క్రియేట్ చేస్తుందని చెప్పవచ్చు. ఈ సినిమా చిత్రీకరణ గురించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కానీ, ప్రభాస్ లుక్ కోసం సోషల్ మీడియాలో అభిమానులు అంచనాలు పెంచుకుంటూ వేచి చూస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ ఈ లుక్‌లో కనిపిస్తే, ఆయనకి అన్ని వర్గాల ప్రేక్షకుల నుండి మరింత ఆదరణ లభించనుందని చెప్పడం అతిశయోక్తి కాదు. ఇక 'స్పిరిట్'లో ప్రభాస్ ఫస్ట్ లుక్ ఎప్పుడు విడుదల అవుతుందా? అని అందరూ ఎదురు చూస్తున్నారు.





వరుస ప్రాజెక్ట్‌లతో బిజీ షెడ్యూల్ గడుపుతున్నారు 'మాస్ కా దాస్' విశ్వక్ సేన్. రీసెంట్‌గా ఆయన 'మెకానికల్ రాకీ'తో ప్రేక్షకులను పలకరించగా, ఇప్పుడు మరో క్రేజీ మూవీతో అభిమానుల మందుకు రానున్నారు. 'జాతి రత్నాలు' ఫేమ్ డైరెక్టర్ కేవీ అనుదీప్‌తో కలిసి ఫంకీ అనే సినిమా కోసం పని చేయనున్నారు.సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఇది సిద్ధం కానున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఈ సినిమా పూజా కార్యక్రమం హైదరాబాద్‌లో జరగ్గా, దానికి 'కల్కి 2898 AD' నాగ్‌అశ్విన్ పాల్గొని టీమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. త్వరలోనే రెగ్యులర్ షూట్ ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఇక ఆషికా రంగనాథ్ ఈ సినిమాలో కీ రోల్ ప్లే చేయనున్నట్లు సమాచారం.ఇక విశ్వక్ నటించిన మెకానికల్ రాకీ బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది. భారీ అంచనాల నడుమ వచ్చిన ఈ చిత్రం యావరేజ్ టాక్‌తో సరిపెట్టుకుంది. అయితే ప్రస్తుతం విశ్వక్ రామ్ నారాయణ్ డైరెక్ట్ చేస్తున్న 'లైలా' అనే సినిమా కోసం వర్క్ చేస్తున్నారు. ఇందులోని కొంత భాగం కోసం విశ్వక్ అమ్మాయి గెటప్‌లో కనిపించనున్నారట. తాజాగా విడుదలైన టైటిల్ పోస్టర్‌తో అభిమానులు ఈ చిత్రం గురించి నెట్టింట తెగ చర్చించుకుంటున్నారు.ఇదిలా ఉండగా, 'జాతిరత్నాలు' హిట్ అయ్యాక అనుదీప్ 'ప్రిన్స్' అనే సినిమాను తెరకెక్కించారు. కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ లీడ్ రోల్‌లో వచ్చిందీ చిత్రం. అటు తెలుగుతో పాటు తమిళంలోనూ విడుదవ్వగా, ఆశించిన స్థాయిలో టాక్ అందుకోలేకపోయింది. కామెడీ టైమింగ్ ఫర్వాలేదనిపించినప్పటికీ, సినిమాకు అంతగా కనెక్ట్ కాలేకపోయమని ఆడియెన్స్ నెట్టింట కామెంట్లు పెట్టారు. దీంతో ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద అనుకున్న విజయాన్ని అందుకోలేక నిరాశ పరిచింది. అయితే దాదాపు రెండేళ్ల తర్వాత ఇప్పుడు 'ఫంకీ' కోసం మళ్లీ మెగా ఫోన్ పట్టారు డైరెక్టర్ అనుదీప్. అభిమానులు కూడా ఈ కాంబో ఏ మేరకు ఎంటర్‌టైన్ చేస్తుందో చూడాలని సోషల్ మీడియాలో అభిప్రాయపడుతున్నారు.

# 'జాతి రత్నాలు' డైరెక్టర్‌తో విశ్వక్ మూవీ



# కీర్తి సురేష్ వెడ్డింగ్ బెల్స్..

సౌత్ ఇండియా స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ తన చిన్న నాటి స్నేహితుడు, ప్రియుడు ఆంటోనీ తటిల్ తో ఏడడుగులు వేయబోతోంది. గోవాలో వీరి వివాహం కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల మధ్య గ్రాండ్ గా జరగబోతోంది. ఈ వివాహ వేడుకకి వచ్చే అతిథుల కోసం ఈ జంట ప్రత్యేక ఏర్పాట్లు చాలా చేసారంట. ఎంటర్టైన్మెంట్ తో పాటు, వినోదం అందించే విధంగా వారిద్దరికి సంబందించిన వెడ్డింగ్ గ్రీటింగ్స్, ఫజిల్స్ తో ప్రత్యేకంగా అలంకరించారంట.వీటికి సంబందించిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీరి పెళ్లి కేరళ హిందూ సంప్రదాయంతో పాటు, క్రిస్టియన్ స్టైల్ లో రెండు సార్లు జరగబోతోంది. గురువారం ఉదయం వివాహ వేడుక ముహూర్తం నిర్ణయించారంట. కీర్తి సురేష్, ఆంటోనీ తటిల్ కలిసి దిగిన ఫోటోలని స్పెషల్ గిఫ్ట్ కార్డ్స్ గా డిజైన్ చేశారు. కేరళ సంప్రదాయ శైలిలో ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ ని నిర్వహించారు. ఇందులో వారిద్దరి ఇష్టాలని రిప్రజెంట్ చేసే విధంగా గిఫ్ట్స్, బ్యాండ్ లు ఏర్పాటు చేశారు. ఈ నైట్ కి ప్రీ వెడ్డింగ్ పార్టీ ఉండబోతోందంట. దీని తర్వాత పెళ్లి తంతు మొదలవుతుందని తెలుస్తోంది. ఆంటోనీ తటిల్ కి వ్యాపారాలు ఉన్నాయి. ఇద్దరు చిన్నప్పటి నుంచి కలిసి చదువుకున్నారు. కాలేజీ డేస్ నుంచి ప్రేమలో ఉన్నారు. 15 ఏళ్ళ వీరి రిలేషన్ ని నెక్స్ట్ లెవల్ కి ఇప్పుడు తీసుకొని వెళ్తున్నారు. కీర్తి సురేష్ నటించిన హిందీ మూవీ 'బేబీ జాన్' డిసెంబర్ 20న థియేటర్స్ లోకి రాబోతోంది. ఈ సినిమాపై అమ్మడు చాలా హోప్స్ పెట్టుకుంది. పెళ్లి తర్వాత మూవీ ప్రమోషన్స్ లో పాల్గొనే అవకాశం ఉంది. అలాగే తమిళంలో చేసిన 'రివాల్వర్ రీటా' కూడా రిలీజ్ కి సిద్ధమవుతోంది. దాంతో పాటు మరో రెండు సినిమాలు షూటింగ్ కంప్లీట్ చేసినట్లు తెలుస్తోంది.తెలుగులో కూడా ఓ కొత్త సినిమాకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందనే మాట వినిపిస్తోంది. చివరిగా కీర్తి సురేష్ దసరా సినిమాతో తెలుగులో బ్లాక్ బస్టర్ అందుకుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.